# నిజం చెప్తుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 18-02-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 06 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### ఆపిల్ ను వెనక్కి నెట్టి...

మన దేశానికి చెందిన ప్రముఖ వ్యాపార సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ చరిత్ర సృష్టించింది. ప్రతిష్ఠాత్మక ఫ్యూచర్ బ్రాండ్ 2024 గ్లోబల్ ర్యాంకింగ్స్ లో రెండో స్థానంలో నిలిచింది. ఈ క్రమంలో ప్రపంచంలో అతిపెద్ద కంపెనీలైన ఆపిల్, మైక్రోసాఫ్ట్, ఇంటెల్ తదితర సంస్థలను వెనక్కి నెట్టింది. ఈ ర్యాంకింగ్స్ లో రిలయన్స్ 13వ స్థానం నుంచి రెండో స్థానానికి ఎగబాకింది.

### జనసేన ఆవిర్భావ వేడుకలపై కీలక నిర్ణయం

జనసేన ఆవిర్భావ వేడుకలకు సంబంధించి ఆ పార్టీ కీలక ప్రకటన చేసింది. మార్చి 14న జనసేన ఆవిర్భావ వేడుకలు జరగనున్నాయి. ఈ వేడుకలను జనసేనాని పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురంలో నిర్వహించాలని జనసేన నిర్ణయించింది. సార్వత్రిక ఎన్నికల్లో జనసేన 100 శాతం స్ట్రైక్ రేట్ తో ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే.



## నాలుగేళ్లూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారు

- భవిష్యత్తులో కాంగ్రెస్ నుండి బీసీ నాయకుడు ముఖ్యమంత్రి అవుతారని వెల్లడి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 46 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ
- తెలంగాణలో ముఖ్యమంత్రి మార్పుపై కాంగ్రెస్ ఓబీసీ నేత స్పష్టీకరణ

హైదరాబాద్,ఫిబ్రవరి17 తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ముఖ్యమంత్రి పదవిలో ఎలాంటి మార్పు ఉండదని, కానీ భవిష్యత్తులో తమ పార్టీ నుండి బీసీ నాయకుడు ముఖ్యమంత్రి అవుతారని ఏఐసీసీ ఓబీసీ విభాగం అధ్యక్షుడు అజయ్ సింగ్ యాదవ్ అన్నారు. రాబోయే నాలుగేళ్లు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగుతారని స్పష్టం చేశారు. ఈరోజు ఆయన ఢిల్లీలో మాట్లాడుతూ, తెలంగాణకు మున్ముందు బీసీ నాయకుడు ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. భవిష్యత్తు అంతా బీసీలదే అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కులగణన దేశంలోని అన్ని రాష్ట్రాలకు కనువిప్పు కలిగిస్తుందని ఆయన అన్నారు.బీసీలకు ఇదొక గేమ్ ఛేంజర్ అని వ్యాఖ్యానించారు.

మిగతా 2వ పేజిలో..

## కొత్త సీఈసీ కోసం కేంద్రం కసరత్తులు

- నేడు రాజీవ్ కుమార్ పదవీవిరమణ...
- కొత్త సీఈసీ కోసం ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి17 కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ) రాజీవ్ కుమార్ రేపు (ఫిబ్రవరి 18) పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో, నూతన సీఈసీ ఎంపిక కోసం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ఢిల్లీలో కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా, లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులు కూడా హాజరయ్యారు. ఈ సమావేశం ముగిసిన అనంతరం రాహుల్ గాంధీ ఓ కీలక నోట్ సమర్పించారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ ఎన్నిక కోసం రూపొందించిన చట్టం అంశం సుప్రీం కోర్టులో విచారణలో ఉందని, ఇలాంటి సమయంలో నేడు ఈ సమావేశం నిర్వహించకుండా ఉంటే బాగుండేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పుడంత పట్టుదలకు పోవాల్సిన అవసరం ఏముందని, సుప్రీం కోర్టు నిర్ణయం వచ్చే వరకు ఆగితే బాగుండేదని అభిప్రాయపడ్డారు. కాగా, ఈ అంశంలో సుప్రీంకోర్టు ఫిబ్రవరి 22న వాదనలు విననుంది. సీఈసీ ఎంపిక ప్రక్రియను వాయిదా వేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. సీఈసీ నియామకంపై అత్యున్నత న్యాయస్థానం ఎలాంటి స్టే విధించనందున, ప్రధాని మోదీ నేతృత్వంలోని కమిటీకి మార్గం సుగమం అయిందని ఆ వర్గాలు తెలిపాయి. కోర్టు న్యాయపరమైన అభిప్రాయం కోరడంతో, కోర్టు కోరిన వివరాలు సమర్పించడం జరిగాయని... సీఈసీ ఎంపికకు ఎలాంటి అడ్డంకులు లేవని కేంద్రం భావిస్తోందని పేర్కొన్నాయి.అటు, నూతన సీఈసీ, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకంపై రేపు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేస్తారని తెలుస్తోంది.



## కులగణనను తప్పుపట్టిన బీజేపీ

2

- నరేంద్ర మోదీ కులంపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
- రాహుల్ గాంధీ కులం, మతమేమిటో చెప్పాలని బీజేపీ నేతల నిలదీత
- రాహుల్ గాంధీ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని శ్రీధర్ బాబు ఆగ్రహం
- మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,ఫిబ్రవరి17 రాహుల్ గాంధీది ఏ కులం? ఏ మతం? అని ప్రశ్నించిన బీజేపీ నేతలపై తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీ నేతలకు లేదని ఆయన అన్నారు. మతాన్ని లేదా కులాన్ని చూడకుండా ప్రజలను ఐక్యంగా చూడటమే కాంగ్రెస్ పార్టీ ఉద్దేశమన్నారు.



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును తెస్తాం

- బండి సంజయ్‌కి మహేశ్ కుమార్ గౌడ్ సవాల్
- బీసీ రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్‌లో పెట్టే దమ్ము ఉందా? అని ప్రశ్న
- దేశవ్యాప్త కులగణనకు మోదీని అడిగే సత్తా ఉందా? అని నిలదీత

హైదరాబాద్,ఫిబ్రవరి17 బీసీ నేతను ముఖ్యమంత్రిని చేసే దమ్ము బీజేపీకి ఉందా? అని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కి తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లును తీసుకువస్తామని అన్నారు. ఈ బీసీ రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్‌లో పెట్టించే దమ్ము ఉందా? అని నిలదీశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఒప్పించే దమ్ముందా? అని బండి సంజయ్‌కి సవాల్ విసిరారు.

## కేసీఆర్ ఆమరణ దీక్షతో ఢిల్లీ పీఠాన్ని కదిలించారు



**కేసీఆర్ దీక్ష చేశారు కాబట్టే 2009 డిసెంబర్ 9 ప్రకటన వచ్చింది**

- తెలంగాణ ప్రక్రియను ప్రకటిస్తేనే దీక్షను విరమిస్తానని కేసీఆర్ ఆ రోజు చెప్పారని వెల్లడి
- ఫిబ్రవరి 17 ఎంత ముఖ్యమో, నవంబర్ 29 అంతే ముఖ్యమన్న హరీశ్ రావు

కేసీఆర్ పదిహేనేళ్ల క్రితం ఆమరణ నిరాహార దీక్షకు దిగి ఢిల్లీ పీఠాన్ని కదిలించారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ ఆ రోజు దీక్ష చేశారు కాబట్టే 2009 డిసెంబర్ 9 రోజున తెలంగాణకు అనుకూలంగా ప్రకటన వచ్చిందని అన్నారు. కేసీఆర్ దీక్షకు పూనుకోకుంటే తెలంగాణ ప్రకటన వచ్చి ఉండేది కాదని ఆయన అన్నారు.నిరాహార దీక్ష విరమించాలని నాటి కేంద్రమంత్రి చిదంబరం విజ్ఞప్తి చేస్తే, తెలంగాణ ప్రక్రియ ప్రారంభిస్తున్నామని చెబితే మాత్రమే విరమిస్తానని కేసీఆర్ స్పష్టం చేశారని గుర్తు చేసుకున్నారు. ఆ రోజు దీక్ష సమయంలో కేసీఆర్‌ను చూసి తమకు కళ్ల వెంట నీళ్లు వచ్చాయన్నారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియకు సంబంధించిన వివరాలను జయశంకర్ తన స్వహస్తాలతో రాసి ఢిల్లీకి పంపిస్తే, దానినే చిదంబరం ఢిల్లీ నుండి ప్రకటించారని చెప్పారు.ఫిబ్రవరి 17 (కేసీఆర్ పుట్టిన రోజు) మనకు ఎంత ముఖ్యమో నవంబర్ 29 అంతే ముఖ్యమని ఆయన అన్నారు. చరిత్ర పుటల్లో ఈ రెండు తేదీలు మనకు ముఖ్యమే అన్నారు. కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అని ఆ రోజు (2009 నవంబర్ 29) కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగారని గుర్తు చేశారు. మనం మహాత్మా గాంధీ సత్యాగ్రహం, పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్షలు చూశామని, కేసీఆర్ కూడా అలాగే నిరాహార దీక్ష చేశారని అన్నారు.

## రాబోయే మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలి

- వేసవి నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్న రేవంత్
- ప్రణాళిక ప్రకారం ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేయాలని సూచన
- పంటలు ఎండిపోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి17 వేసవి నేపథ్యంలో రాబోయే మూడు నెలల పాటు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్లు, ఇరిగేషన్ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వివిధ ప్రాజెక్టుల కింద సాగు అవుతున్న పంటలకు ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. సంబంధిత అధికారులతో సీఎం, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈరోజు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## ఫామ్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై నిషేధం ఉంది

- అనుమతులు లేని లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే ఇబ్బందిపడాల్సి వస్తుందని హెచ్చరిక
- లక్ష్మీగూడలో ఫామ్ ప్లాట్ల పేరిట లేఔట్ చేసి అమ్ముతున్నారని ఫిర్యాదులు వచ్చాయని వెల్లడి
- హైడ్రా కమిషనర్ రంగనాథ్



హైదరాబాద్,ఫిబ్రవరి17 హైదరాబాద్ నగరంలో, చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్లాట్లు కొనుగోలు చేసే వారికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక సూచన చేశారు. ఫామ్ ప్లాట్ల పేరిట అనుమతులు లేని లేఔట్లలో ప్లాట్లను కొనుగోలు చేయవద్దని హితవు పలికారు. అనుమతులు లేని లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే ఆ తర్వాత ఇబ్బందులు పడాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఫామ్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై నిషేధం ఉందని, అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో అమ్మకాలు జరుగుతున్నట్లు తెలిపారు. ఫామ్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై నిషేధం ఉందని, అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో అమ్మకాలు జరుగుతున్నట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలంలోని లక్ష్మీగూడ గ్రామ సర్వే నెంబర్ 50లోని 1.02 ఎకరాల్లో ఫామ్ ప్లాట్ల పేరిట లేఔట్ వేసి అమ్ముతున్నారంటూ హైడ్రాకు ఫిర్యాదు అందిందని రంగనాథ్ వెల్లడించారు.నిబంధనల మేరకు ఎక్కడా ఫామ్ ప్లాట్లను విక్రయించడానికి లేదని ఆయన వెల్లడించారు.

## కేసీఆర్.. తెలంగాణ కారణజన్ముడు...

- తెలంగాణ భవన్ లో ఘనంగా కేసీఆర్ 71వ పుట్టినరోజు వేడుకలు
- కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్న కేటీఆర్
- ఆయనను మళ్లీ సీఎం చేసేందుకు గట్టిగా పనిచేద్దామని పిలుపు- మాజీ మంత్రి కేటీఆర్



హైదరాబాద్,ఫిబ్రవరి17, తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ 71వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. 71 కిలోల భారీ కేక్ ను మాజీ మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు కట్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడారు.తెలంగాణ జాతికి మాజీ సీఎం కేసీఆర్ హీరో. తెలంగాణ కారణజన్ముడు. ఆయన మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు గట్టిగా కోరుకుంటున్నారు. కేసీఆర్ ను మళ్లీ సీఎం చేసేందుకు మనం కూడా అంతే గట్టిగా పనిచేద్దాం. రానున్న మూడున్నరేళ్లు 60 లక్షల గులాబీ దండు. ఇదే లక్ష్యంతో ముందుకెళ్లాలి. అని కేటీఆర్ అన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

## బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేసిన జెల్ల పరమేష్ గౌడ్



రాజపేట,ఫిబ్రవరి17(నిజంచెపుతాం) నెమిల గ్రామానికి చెందిన పాల సిద్ధులు గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి మరణించ వారి కుటుంబ సభ్యులను సోమవారం సామాజికవేత్త, జెల్ల ఫౌండేషన్ చైర్మన్ పరమేష్ గౌడ్ పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించి వారి పిల్లలకు చదువుకు తమ జెల్ల ఫౌండేషన్ తరపున సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మేకల రమేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మార్కు శివ యాదవ్,నాయకులు బుర్గ శేఖర్ రెడ్డి,మంత్రి రాజు,సోమరం భిక్షపతి,బిమగని శివ,ప్యాట నగేష్,మెండు భగవన్ రెడ్డి, పవన్,సందీప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సురమాంబ దేవి కంఠమహేశ్వర స్వామి గుడి భూమి పూజ కార్యక్రమం



నకిరేకల్ జనవరి 17 ( నిజం చెప్తాం )కేతేపల్లి మండలం కొర్లపాహడ్ గ్రామంలో గౌడ కులస్థుల ఆధ్వర్యంలో నూతన నిర్మించనున్న శ్రీ శ్రీ శ్రీ సురమాంభదేవి కంఠమహేశ్వర స్వామి ఆలయ భూమి పూజ కార్యక్రమంలో కు ముఖ్య అతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు పూజ కార్యక్రమం చేశారు

## ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ ఫిబ్రవరి 17 (నిజం చెపుతాం) మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన గుండెపూరి రాజయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందగా సోమవారం మృతుని దశదినకర్మ సందర్భంగా కుటుంబ సభ్యులకు ఎజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో ఐదు వేల రూపాయలు ఆర్థిక .సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మొగిలిపాక గ్రామ ప్రముఖులు, యువత, ఎజేఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గవ్వల భిక్షపతి కుటుంబాన్ని పరామర్శించిన బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్




రాజపేట,ఫిబ్రవరి17(నిజంచెపుతాం) పీడిత ప్రజల విముక్తి కోసం తాను నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసీ అనారోగ్య కారణాల రీత్యా ఇటీవల మరణించిన నెమిల గ్రామానికి చెందిన కామ్రేడ్ గవ్వల బిక్షపతి కుటుంబాన్ని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ సోమవారం వారి కుటుంబ సభ్యులు గవ్వల భరత్ , మధు, అనిల్ లను పరామర్శించారు. ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్ మాట్లాడుతూ కామ్రేడ్ గవ్వల బిక్షపతి మరణం బహుజన సమాజానికి తీరని లోటని అన్నారు. పీడిత ప్రజల విముక్తి కోసం పని చేసిన బిక్షపతి కుటుంబానికి రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం పూర్తిస్థాయి అండదండలు ఉంటాయన్నారు. అదేవిధంగా నెమిల గ్రామంలో ఇటీవల ప్రమాద వశాత్తూ తాటి చెట్టు మీద నుండి పడి ప్రాణాలు కోల్పోయిన పాల సిద్ధులు కుటుంబానికి ప్రభుత్వపరంగా తగిన సహకారం అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పరామర్శించిన వారిలో కుల సంఘాల నేతలు మాయ కోటి రాజు, గవ్వల సిద్ధేశ్వర్, బుడుగె కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు



మోటకొండూరు: ఫిబ్రవరి 17 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా,మోటకొండూరు మండల పరిధిలోని, అమ్మనబోలు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు కలసి కేక్ కట్ చేసి కేసిఆర్ పుట్టినరోజు వేడుకను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బీస బిక్షపతి,సింగిల్ విండో డైరెక్టర్ బీస కృష్ణంరాజు,సెక్రటరీ జనరల్ ఎర్ర మల్లేష్,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి,గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు రేగొండ రాంబాబు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కాసుల లవన్ రెడ్డి,ఎగమాటి వెంకట్ రెడ్డి,అంజిరెడ్డి,కోల కృష్ణ,కోట్ల నరసయ్య,క్యాసగల్ల కర్ణాకర్,గొర్ల రాజు,శిగ సాయి,సంగు శ్రీనివాసరెడ్డి,తోట్టే మల్లయ్య,వంగ రమేష్, సాయి రెడ్డి కర్ణాకర్ రెడ్డి,సామజాన్ రెడ్డి, దాసరి సత్తిరెడ్డి,బాల్య నర్సింలు,మేశ్రీ స్వామి,కోట్ల సతీష్,అన్వేష్,గంగారపు సుదర్శన్,రంగు మహేష్,ఎండ్రి భాను,పోలపల్లి శ్రీకాంత్,నరేష్,లోట్ల ఎల్లారెడ్డి కానుగుల ఉమేష్,కొల భువన్,కోలబాను,మల్లం వెంకటేష్,మందుల కర్ణాకర్,దుర్గాప్రసాద్, కానుగుల సాయి,క్యాసగల్ల పోచయ్య,బత్తుల ఐలయ్య,రామచందర్ తదితరులు పాల్గొన్నారు.







**సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి17,(నిజం చెపుతాం):** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం పురస్కరించుకొని నారాయణపురం గ్రామంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా వచ్చి కేక్ కట్ చేసి కెసిఆర్ జన్మదిన కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,గ్రామాల అధ్యక్షులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.



**నకిరేకల్ జనవరి 17 ( నిజం చెప్తాం )** బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ జన్మదిన సందర్భంగా నకిరేకల్ పట్టణ కేంద్రంలో జరిగిన జన్మదిన వేడుకలకు నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ముఖ్య అతిథిగా హాజరై కేక్ కటింగ్ చేసి కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసి ఘనంగా సంబురాలు నిర్వహించారు. అనంతరం మెయిన్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించి అనంతరంపట్టణకేంద్రంలోని వంద పడకల ఆసుపత్రి వద్ద మొక్కలు నాటి అనంతరం తాటికల్ రోడ్డులోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు బ్రెడ్డు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నకిరేకల్ పట్టణ మరియు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

**ఆలేరు ఫిబ్రవరి 17 (నిజం చెపుతాం)** భారత రాష్ట్ర సమితి అధినేత,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని సాయి గూడెంలో సోమవారం నాడు బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గంగదారి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ సి.ఎం పుట్టిన రోజు వేడుకలను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.అనంతరం పేదలకు పండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



**రాజపేట,ఫిబ్రవరి17(నిజంచెపుతాం)** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు రాజపేట మండల కేంద్రం గాంధీ చౌరస్తాలో సోమవారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పటాకులు కాల్చి ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటిగుంటి మధుసూదన్ రెడ్డి,మదర్ డైరీ మాజీ డైరెక్టర్ వెంకట్ రామ్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, ఎర్ర గోకుల జశ్వంత్,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాగరాజు, బెడిదే వీరేశం, నాగిర్తి గోపి, బొంగోని ఉప్పలయ్య, మోత్కుపల్లి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పేరుకేమో ఫ్యాక్టరీ... నడిచేది ప్లాట్ల దందా...









**- ఫ్యాక్టరీ నిర్మిస్తామని,ఉద్యోగాలు ఇస్తామని భూములు కొనుగోలు....**

**- ఆది సరిపోక అక్రమ క్రాషర్ , బాంబుల మోత.**

**- బాంబుల మోతలకు దద్దరిల్లుతున్న గృహాలు... పట్టించుకోని అధికారులు.**

తుర్కపల్లి, ఫిబ్రవరి 17(నిజం చెపుతాం) :ఫ్యాక్టరీ వస్తే మా పిల్లలకు జాబ్ లు వస్తాయి అని ఆశోతో అగ్గువాకు అయినా భూములు అమ్మేసారు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం లోని తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామానికి అనుకుని రాజాపేట మండలం చల్లూరు గ్రామ శివారులోని రైతులు. కానీ కాసులకు కక్కుర్తి పడ్డారేమో భూములు కొనుగోలు చేసిన యజమానులు ప్లాట్ల , క్రాషర్ దందాలు చేస్తూ రైతుల నోట్లో మట్టి కొడుతున్నారు..... వివరలోకి వెళితే యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి, రాజాపేట మండలాల శివారు హద్దులలో ఎక్సప్లోసీవ్ కంపెనీ నిర్మిస్తామని మీ పిల్లలకు జాబ్ లు ఇస్తామని హామీ ఇచ్చి తక్కువ ధరలో వందల ఎకరాల భూములు కొనుగోలు చేశారు.కాసులకు కక్కుర్తి పడ్డ ఆ యాజమాన్యం కాస్త ఆ భూములన్నీ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ యాదగిరిగుట్ట గుడి ఇదిగో ఇక్కడే... ర్ ర్ ర్ కూడా ఇక్కడే అని చూపిస్తూ డబ్బులు దనుకుంటుర్రు.మరి అక్కడ ప్రభుత్వ భూములు, సీలింగ్ భూములు, లవని భూములు కూడా కబ్జాకి గురైనట్టు వినికిడి....ఆది చాలదు అన్నట్టు క్రాషర్ ఏర్పాటు చెసి గుట్టలను పిండి పిప్పి చేస్తున్నారు.దానికి తోడు బాంబుల మోతలు. ఈ బాంబుల మోతలతో దద్దరిల్లుతున్న దత్తాయిపల్లి గ్రామ నివాస గృహాలు,హులికి పడుతున్నరు చిన్నారు.ప్రజలు రాత్రి సమయం లో కూడా నిద్ర పోవాలి అంటే భయభ్రాంతులకు గురవుతున్నారు ఏ సమయం లో బాంబులు పేలుతాయో వారి నివాస గృహాలు ఉంటాయో కూలిపోతాయో అని,ఇంత జరుతున్న కూడా అధికారులు పట్టించుకోకుండా ఏమి చేస్తున్నారో.... ఈ ఫ్యాక్టరీ, రియల్ దందా, క్రాషర్, ప్రభుత్వ భూములకు సంబంధించిన పూర్తి వివరాలతో అతి త్వరలో నిజం చెపుతాం తెలుగు దిన పత్రికలో మీ ముందుకు....

# ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

## - ప్రభుత్వ ధవఖానలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంచిన బిఆర్ఎస్ నాయకులు

చౌటుప్పల్,ఫిబ్రవరి 17(నిజం చెపుతాం):తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 71వ జన్మదినోత్సవం పురస్కరించుకొని చౌటుప్పల్ పైలాన్ పార్కులో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేసి,ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేసి వారి జన్మదిన సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి,ఢిల్లీ మాధవరెడ్డి, గుండెబోయిన వెంకటేష్ యాదవ్,తాడురి పరమేష్,ఉడుగు మల్లేశం గౌడ్,చిన్నం బాలరాజు కురుమ,కొత్త పర్వతాలు యాదవ్,ముప్పిడి



శ్రీనివాస్ గౌడ్,జేజే రెడ్డి,మెట్టు మహేష్ రెడ్డి,సుర్వి మల్లేష్ గౌడ్,అల్మాస్పేట కృష్ణ,కొయ్యడ శేఖర్,హాతర్ పాషా,వేణుగోపాల్ గౌడ్,ఎలువర్తి యాదగిరి,గంగాదేవి రమేష్,బాబు,సమిరెడ్డి జనార్ధన్ రెడ్డి,దొడ్డి శ్రీశైలం



కురుమ,కే.చలమంద రాజు,కేవీర్,చెవ్వగోని మహేష్ గౌడ్, మున్నా,ముషీర్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులను అక్రమ రవాణా చేస్తున్న వాహనం పట్టివేత






**- డ్రైవర్ పై కేసు నమోదు**

చౌటుప్పల్ ఫిబ్రవరి 17(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలోని పంతంగి టోల్ ప్లాజా వద్ద సోమవారం చౌటుప్పల్ పోలీసులు విధి నిర్వహణలో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తున్న నేపథ్యంలో పశువులను అక్రమ రవాణా చేస్తున్న వాహనం పట్టుబడింది. చౌటుప్పల్ సిఐ జి. మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం 9:00 గంటల సమయంలో వాహనాలు తనిఖీ చేస్తున్న సందర్భంలో గుడిబండ గ్రామం కోదాడ మండలం సూర్యాపేట జిల్లాకు చెందిన కాలే గోపి (24)అను వ్యక్తి టీఎస్29టిబి 1849 నెంబర్ గల అశోక్ లీలాండ్ వాహనంలో అక్రమంగా 9 పశువులను రవాణా చేస్తూ పట్టుబడ్డాడు.ఈ సందర్భంగా డ్రైవర్ ను విచారించగా కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్ విజయవాడ నుండి హైదరాబాదులోని బహదూర్ పుర వదషాలకు ఈ పశువులను తరలిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభిస్తున్నామని తెలిపారు.

# ఆంధ్రప్రభ విలేఖరికి ఎమ్మెల్యే పరామర్శ

తుర్కపల్లి, ఫిబ్రవరి 17(నిజం చెపుతాం) :రోడ్డు ప్రమాదంలో స్వల్పంగా గాయపడ్డ తుర్కపల్లి మండల ఆంధ్రప్రభ విలేఖరి,చిన్న లక్ష్మపురం గ్రామస్థుడైన పులిగిల్ల స్వామిని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి లు చరవాణి ద్వారా పరామర్శించారు. ఈ సందర్భంగా స్వామి కి జరిగిన ప్రమాదంపై ఆరాతీసి, ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు.కాగా స్థానిక ప్రజాప్రతినిధులు, మండల విలేకరులు స్వామిని పరామర్శించి ధైర్యం చెప్పారు.

# ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ జన్మదిన వేడుకలు



అడవిదేవులపల్లి:ఫిబ్రవరి 17(నిజంన్యూస్) మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు తనయుడు ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ యువ నాయకులు సిద్ధార్థ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం బిఆర్ఎస్ మండల నాయకులు టపాసులు కాల్చి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కొత్త మర్రెడ్డి,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను నాయక్,మాజీ ఉప సర్పంచ్ కేశబోయిన కొండలు,మాజీ ఎంపీటీసీ పేర్ల లింగయ్య,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి వెంకటేశ్వర్లు,మాజీ కోఆప్షన్ సభ్యుడు షేక్ బాబు జాని,బిఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు పచ్చిపాల లింగయ్య,గుండా సీతారామయ్య,పున్నారావు,మధు రాథోడ్ శ్రీరామ్,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



చందుర్తి ఫిబ్రవరి 17(నిజం న్యూస్): తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను బి ఆర్ ఎస్ చందుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో బి ఆర్ ఎస్ శ్రేణులు సోమవారం రోజున ఘనంగా జరుపుకొన్నారు. అయన జన్మదినాన్ని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేసుకొని ఘనంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పలువురు కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు, పలువురు వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు ప్రాణ త్యాగానికైనా వెనుకాడకుండ పోరాడి రాష్ట్రాన్ని తెచ్చిన ఘనత కెసిఆర్ దె అని, పది సంవత్సరాలు బంగారు తెలంగాణ కోసం కృషి చేశారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, ఫ్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, నాయకులు చిలుక పెంటయ్య, బత్తుల కమలాకర్, డప్పుల అశోక్, లింగంపల్లి కరుణాకర్, మార్త గంగాధర్, తిప్పని నాగేష్ తదితరులు పాల్గొన్నారు

# బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా మాజీ సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు

**- భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ**

**- ముఖ్య అతిధిగా హాజరైన మాజీ భువంగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి**





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17(నిజం చెపుతాం)భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టినరోజు వేడుకలను బి.ఆర్.ఎస్ పార్టీ,భువనగిరి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా భువనగిరి పట్టణ యువజన విభాగం నాయకులు సయ్యద్ ఆమెర్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణి చేయడం జరిగింది.అనంతరం మాజీ ఎమ్మెల్యే పైళ్ల,శేఖర్ రెడ్డి మాట్లాడుతూ...ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించే రోగులకు కెసిఆర్ ముఖ్యమంత్రిగా, ఉన్నప్పుడు బాలింతలకు,కెసిఆర్ కిట్ ఇచ్చేవారని,ఆసుపత్రి లో బాలింత లు చెబుతున్నారని గుర్తు చేసారు.అదే విధంగా కాంగ్రెస్,పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు పూర్తి చేయడంలో విఫలమయ్యారని ఎద్దేవా చేసారు. అలాగే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని మనసారా కోరుకున్నారు.రాబోయే రోజుల్లో మళ్ళీ అధికారం బి.ఆర్.ఎస్ దే అని జ్యోత్సం చెప్పారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి.మాజీ గ్రంధాలయం చైర్మన్ జడల అమరేందర్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,రైతు సమన్వయ సమితి మాజీ చైర్మన్ కొలుపుల అమరేందర్, మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య మండల, అధ్యక్షులు జనగాం పాండు కార్యదర్శి ఓం ప్రకాష్ మాజీ కౌన్సిలర్లు ఖాజా అజీమోద్దీన్, నాయకులు కుశంగుల రాజు తుమ్మల పాండు,తాడేం రాజశేఖర్, తాదూరి బిక్షపతి,అతికం లక్ష్మీ నారాయణ,ఎడ్ల సత్తిరెడ్డి,రైకల శ్రీనివాస్,సందెల సుధాకర్,మధు సూధన్ రెడ్డి రాఘవేందర్ రెడ్డి, సుభాష్ మైనారిటీ నాయకులు ఎండీ ఇస్మాయిల్,ఎండీ రహీం సూరజ్,ఎండీ అంజద్,ఎండీ.నయీమ్,ఎండీ.అమిర్ అలీ సైదులు,తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు..

**- మా ఆయుష్షు కూడా పోసుకొని కెసిఆర్ నూరేళ్లు వర్ధిల్లాలి**

**- మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**

చౌటుప్పల్ ఫిబ్రవరి 17(నిజం చెపుతాం): మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని పైలాన్ పార్కులో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకల ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్ లు పంపిణీ కెసిఆర్ జన్మదిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మునుగోడు మాజీ శాసనసభ్యులు, అభివృద్ధి ప్రదాత కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కేక్ కట్ చేసి,కేసీఆర్ ఆరోగ్యంగా, ఆయురారోగ్యాలతో శతాయుష్షు పొంది మరెన్నో గొప్ప ప్రజాసేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.ప్రభుత్వ ఖానాలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చౌటుప్పల్ ప్రాంతాన్ని రూ.570 కోట్లతో అభివృద్ధి పనులను విజయవంతంగా పూర్తిచేశామని పేర్కొన్నారు. ప్రత్యేకంగా,ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించేందుకు కేసీఆర్ ప్రభుత్వం విస్తృతమైన సంస్కరణలు చేపట్టి,మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన త్రాగునీరు అందజేసిన ఘనత తమదేనని వెల్లడించారు.ఈ మహత్తర యోజనకు గుర్తుగా పైలాన్ పార్కును ఏర్పాటు చేశామని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని,ప్రజలకు నూతన ఆశలు,ఆకాంక్షలు నెరవేరేలా ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. అభివృద్ధికి అంకితభావంమునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తమ పాలనలో రూ.570 కోట్లను కేటాయించి,రోడ్లు, డ్రైనేజ్,పారిశుద్ధ్య, విద్యా మరియు ఆరోగ్య రంగాల్లో అనేక సంస్కరణలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆయన మునుగోడు అభివృద్ధికి తాను చేసిన కృషిని ప్రస్తావిస్తూ,ఇది కేసీఆర్ ప్రేరణతోనే సాధ్యమైందని తెలిపారు.జలకళ నింపిన మిషన్ భగీరథగతంలో ఫ్లోరైడ్ మాయ దాటని మునుగోడు ప్రజల కష్టాలను కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా తొలగించింది.మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందజేయడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనాన్ని ప్రజలకు అందించామన్నారు. పైలాన్ పార్కును ఈ గొప్ప ప్రాజెక్టుకు చిహ్నంగా ఏర్పాటు చేయడం దీనికి నిదర్శనంప్రజా సంక్షేమానికి మార్గదర్శకుడుకేసీఆర్ కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాక,సమాజ సేవకుడిగా ప్రజా సంక్షేమాన్ని తన ధ్యేయంగా తీసుకుని అనేక పథకాలను అమలు చేశారని ప్రసంగంలో స్పష్టం చేశారు.పింఛన్లు,కల్యాణ లక్ష్మి,రేషన్ కార్డులు,రైతు బంధు,రైతు భరోసా వంటి పథకాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచారన్నారుహరిత విప్లవాన్ని నడిపిన నేతతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కేసీఆర్ నేతృత్వమే ప్రధాన బలం.ఉద్యమ సమయాల్లో చూపిన తెగువ,త్యాగం,ప్రజల కోసం ఎప్పుడూ ముందుండే ధృఢతను ప్రశంసిస్తూ,కేసీఆర్ నాయకత్వం అభివృద్ధి,సమగ్ర సంక్షేమానికి మార్గదర్శిగా నిలిచిందని ప్రభాకర్ రెడ్డి అన్నారు.




**శతాయుష్మాన్ భవ!**

కేసీఆర్ మరిన్ని సంవత్సరాలు ప్రజా జీవితంలో కొనసాగి, ఇంకా గొప్ప సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అండగా ఉండాలని ఆకాంక్షించారు.ఆయన ఆశయాలు సాఫల్యం చెందాలని,రాష్ట్రం మరింత ముందుకు సాగాలని కోరుతూ జన్మదిన వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు.తెలంగాణ పరిరక్షకుడికి శత కోటి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బారాస మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్,సింగల్ విండో చైర్మన్ చింతల దామోదర రెడ్డి,మాజీ జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,బారాస ముఖ్య నాయకులు, కార్యకర్తలు,మాజీ కౌన్సిలర్లు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ కు ఘన స్వాగతం పలికిన బిజెపి నాయకులు

**- బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తమ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి**

చౌటుప్పల్ ఫిబ్రవరి 17(నిజం చెపుతాం): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్లగొండ జిల్లాకు వెళు న్న బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు,పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కు చౌటుప్పల్ లో బిజెపి నాయకులు స్వాగతం పలికారు. వారికి ఎమ్మెల్సీ ఓటర్లను స్థానిక నాయకులు పరిచయం చేశారు. ఉపాధ్యాయులతో ఈటల రాజేందర్ మాట్లాడుతూ మిమ్మల్ని అన్ని విధాలుగా ఆదుకునేది భారతీయ జనతా పార్టీ ఒక్కటే అని, ఇప్పటికే ప్రైవేటు కళాశాలలో ఫీజు రియంబర్స్మెంట్ రాక గత పది సంవత్సరాలు మరియు ఈ సంవత్సరంతో కలిపితే 11 సంవత్సరాలుగా కళాశాలలు గడ్డు పరిస్థితి ఎదుర్కొంటున్నాయన్నారు. అలాగే ఉపాధ్యాయుల పరిస్థితి వర్ణనాతీతం పాఠశాల మరియు కళాశాలలో ఉపాధ్యాయుల రిటైర్మెంటె కానీ అపాయింట్మెంట్ లేని పరిస్థితి ఏర్పడ్డది.ఈ తెలంగాణలో జీతాలు ఇవ్వలేని దుస్థితికి రాష్ట్ర ప్రభుత్వం ఉన్నది.మోసపూరిత వాగ్దానాలతో అమలు గాని హామీలతో అధికారంలోకి రావటమే కానీ రాష్ట్ర ఆర్థిక స్థితిగతులనే ఆలోచించకుండా అమలు గాని హామీలతో అధికారంలోకొచ్చి ప్రజలు నిలదీస్తుంటే స్థానిక ఎన్నికల కూడా వెళ్లలేని దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించే స్థితిలో లేవు ఈ రెండు పార్టీల నాయకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించారు.అందుకే నేడు ఈ తెలంగాణకి ఈ పరిస్థితి. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతిదీ ఆలోచించి నిర్ణయం తీసుకుంటుంది.మొన్న ప్రకటించిన బడ్జెట్ లో మధ్యతరగతి పేద వర్గాల తో పాటు ఉద్యోగస్తులకు ఎంతో ఊరట కల్పించే విధంగా వార్షిక ఆదాయం 12 లక్షల పైబడి నిర్ణయించినది.తద్వారా ప్రతి ఉద్యోగి 50 వేల నుండి రెండు లక్షల వరకు లబ్ధి పొందుతున్నారు.బిజెపి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తుంది.భారతీయ జనతా పార్టీ పోటీ చేస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి,ఉత్తములు, అజాతశత్రువు, సౌమ్యులు,అందరికీ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించే వ్యక్తి సరోత్తమ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ఉపాధ్యాయ సమస్యలతో పాటు కళాశాలల సమస్యలు కూడా పరిష్కరించుకునే విధంగా అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నానన్నారు. అత్యధికమైన మెజార్టీతో పులి సరొత్తమ రెడ్డి ని గెలిపిస్తారని,గెలుస్తారని నమ్మకంతో ఉన్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి,చౌటుప్పల్ మండల ఆధ్యక్షులు కైరం కొండ అశోక్,మునుగోడు కన్వీనర్ దుడల బిక్షం, ఎమ్మెల్సీ కన్వీనర్ లచ్చి రెడ్డి,దుర్గయ్య,చినుకుని మల్లేశం,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,గుజ్జుల సురేందర్ రెడ్డి,పోలోజు శ్రీధర్ బాబు,మునగాల తిరుపతిరెడ్డి,బాతరాజు సత్యం,పాలకూర జంగయ్య గౌడ్,ఉడగు యాదయ్య గౌడ్,రిక్కల సుధాకర్ రెడ్డి,శాగా చంద్రశేఖర్ రెడ్డి,కట్ట కృష్ణ,కడవేరు పాండు,రహదార సత్తయ్య,పాండు,పకీరు శ్రీనివాసరెడ్డి, జాల మల్లేష్,ఉష్కగుల నాగరాజు,బుడ్డా సురేష్,అల్మాస్పేట గౌతమ్,సోమ శేఖర్, తేలుకుంట్ల శ్రీధర్,నల్ల అంజయ్య,సప్పిడి లింగారెడ్డి తదితర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఘనంగా బీరప్ప కామరాతి కళ్యాణ మహెూత్సవం

**- ముఖ్య అతిధిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

చందుర్తి ఫిబ్రవరి 17( నిజం న్యూస్):గొల్ల కురుమల ఆరాధ్య దైవమైన బీరప్ప కామరాతి కళ్యాణ మహెూత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సోమవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి బీర్ల పూజారుల ఆశీర్వచనాలు పొందారు. మండలంలోని ఆశిరెడ్డి పల్లె అనుబంధ గ్రామమైన గొల్లపల్లి గ్రామంలో గత గురువారం నుండి బీరప్ప కమరాతి కళ్యాణ మహెూత్సవాన్ని గొల్ల కురుమలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం స్వామివారికి బోనాలు సమర్పించి సోమవారం యాటలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.... గొల్ల కురుమల కులదైవం ఆరాధ్య దైవం అయిన బీరయ్య కమరాతి కళ్యాణ మహెూత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటీ రామస్వామి, నాయకులు ,అంచ రాంరెడ్డి, గొట్టే ప్రభాకర్,యాదవ సంఘం అధ్యక్షులు బొజ్జ గంగయ్య , ఉపాధ్యక్షులు బొజ్జ రాములు, బొజ్జ రాజయ్య, దేవయ్య,దేవరాజు, గంగా తిరుపతి, అనిల్, లింగయ్య, మోహన్, మల్లన్న యూత్, శ్రీకృష్ణ యూత్ సభ్యులు, యాదవ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## వినూత్నంగా కేసీఆర్ జన్మదిన సంబరాలు




గోపాల్పేట్ మండల్ రిపోర్టర్ తేదీ 17 సోమవారం (నిజం చెబుతాం)గోపాల్పేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లెద్దుల బాలరాజు ఆధ్వర్యంలో వినూత్నంగా కేసీఆర్ జన్మదినం జరపడం జరిగింది కేసీఆర్ వల్లే చెరువులు కాలువలు తెలంగాణ ప్రజల బతుకులు బాగుపడ్డాయని హర్షం వ్యక్తం చేశారు గోపాల్పేటలోని అమ్మ చెరువు దగ్గర కెసిఆర్ గారి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి చెరువులోని నీటితో కేసిఆర్ కు అభిషేకం చేయడం జరిగింది కార్యక్రమంలో మండల రైతు బంధు అధ్యక్షులు అడ్డాకుల తిరుపతి యాదవ్ గోపాల్పేట్ టౌన్ అధ్యక్షులు రాజేష్ గౌడ్ మన్యం నాయక్ పానుగంటి శేఖర్ అరవింద్ శంకరయ్య వడ్డేమాన్ రవి డి నాగరాజు మండలంలోని అన్ని గ్రామాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొని బీఆర్ఎస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

# ప్రజావాణిలో 3 ఫిర్యాదులు

### - ఇంచార్జ్ అదనపు ఎస్పీ ఉమామహేశ్వర రావు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 17 (నిజం చెపుతాం)ప్రతి సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా ఈరోజు జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 03 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా డిసిఆర్బి డిఎస్పీ, ఇంచార్జ్ అదనపు ఎస్పీ, ఉమామహేశ్వర రావు కి ఫిర్యాదులు అందించారు.ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి డిసిఆర్బి డిఎస్పీ ఇన్చార్జ్ అదనపు ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా డిసిఆర్బి డిఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.నేడు ప్రజావాణిలో మొత్తం 03 ఫిర్యాదులు,2,భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు1, పరస్పర గొడవకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.



# ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

### - ఏదుల మండలం బీఆర్ఎస్ నేతలు

ఏదుల మండలం రిపోర్టర్ ఫిబ్రవరి17 (నిజం చెపుతాం)కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్రం వనపర్తి జిల్లా నూతన మండల కేంద్రంగా ఏర్పడినటువంటి ఏదుల మండలంలో వివిధ గ్రామాల నుంచి హాజరైనటువంటి కెసిఆర్ అభిమానులు టిఆర్ఎస్ పార్టీ గ్రామ మండల నాయకులు రైతులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జమ్మి శేషయ్య, కరుణాకర్, కృపాకర్ రెడ్డి, అర్జున్ రావు, మహమూద్, తదితరులు పాల్గొన్నారు



# సగర శంఖారావం సభ లో పాల్గొన్న ఎమ్మెల్యే



నాగర్ కర్నూల్ మండల్ రిపోర్టర్ 17(నిజం చెపుతాం )జిల్లా కేంద్రం లో జడ్పీ మైదానంలో సగర శంఖారావం సభలో మన జిల్లా మంత్రి జూపల్లి కృష్ణ రావు తో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న మన ప్రియతమ నేత ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ నా సహకారం మరియు,ప్రభుత్వ సహకారం మీకు ఎల్లప్పుడూ ఉంటుంది అన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పొందిన లబ్ధిదారులు నిర్మాణ పనులు ప్రారంభించాలి...

### - రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ యం.డి వి.పి. గౌతం,



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 17 (నిజం చెపుతాం)5.00 లక్షల రూపాయలు విడతల వారీగా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే జమ అవుతాయి పైరవీదారులను ఆశ్రయించవద్దు. గ్రామ సభల ద్వారా ఆమోదం పొంది ఇందిరమ్మ ఇళ్లు అనుమతి పొందిన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్మించుకునేందుకు పనులు ప్రారంభించాలని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ యం.డి. వి.పి. గౌతం సూచించారు.సోమవారం వనపర్తి జిల్లాలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి కొత్తకోట మండలం రామనాథపురం, వనపర్తి మండలంలోని అప్పాయపల్లి గ్రామాలను సందర్శించి లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించారు. అప్పాయిపల్లి గ్రామంలో లబ్ధిదారులు సువర్ణ, వరలక్ష్మి ల ఇండ్లను సందర్శించి, వారి ఆర్థిక స్థితిగతులు తెలుసుకున్నారు. అప్పాయి పల్లి, రాజాపేట గ్రామాల్లో ఇదివరకే ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించారు. ఆ ప్రాంతంలో కనీస మౌలిక వసతులు కల్పించాలని స్థానికులు కోరగా, సానుకూలంగా స్పందించారు.అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నమూనా హౌస్ ను పరిశీలించారు. ఆ తర్వాత వనపర్తి జిల్లా ఐడిఓసీలోని కాన్ఫరెన్స్ హాల్లో హౌసింగ్ సంస్థ అధికారులు, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ ఎం డి గౌతమ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికైన లబ్ధిదారులు వేగంగా నిర్మాణం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం రూ.5.00 లక్షల విడతల వారీగా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే జమ అవుతాయని, పైరవీదారులను ఆశ్రయించవద్దని విజ్ఞప్తి చేశారు. మార్చి 31 లోపు లబ్ధిదారులకు మొదటి విడత చెల్లింపు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు, ఆదిశగా లబ్ధిదారులు నిర్మాణం ప్రారంభిస్తే మొదటి విడత చెల్లింపు చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం ప్రారంభించిన వెంటనే మొదటి దశ నిర్మాణానికి సంబంధించి గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు మొబైల్ యాప్ ద్వారా ఫోటోలు తీసి ప్రభుత్వానికి పంపించాలన్నారు. ప్రతి దశలో పంచాయతీ కార్యదర్శులు ఫోటోలని పంపించాల్సి ఉంటుందని చెప్పారు. ఈ విషయంలో పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవోలు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులు పంపే ఫోటోలను ఎంపీడీవోలు, ఏఈలు సూపర్ చెక్ చేయాలని సూచించారు. లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి నిర్దేశిత డిజైన్ ఏమీ లేదని, 400 చదరపు గజాలలో వారికి నచ్చిన విధంగా ఇంటి నిర్మాణం చేసుకోవచ్చని చెప్పారు.ఇప్పుడు మండలానికి ఒక గ్రామంలో ఇండ్ల నిర్మాణం ప్రారంభం అయిందని, మిగతా గ్రామాల్లో కూడా నిజమైన లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ త్వరలోనే లబ్ధిదారులకు సమావేశం ఏర్పాటు చేసి ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించుకుని, మార్చి 31వ తేది లోపు మొదటి దశ పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా పైలట్ గ్రామాలు కాకుండా మిగతా అన్ని గ్రామాల్లోనూ నిజమైన అర్హుల జాబితా రూపొందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణం కోసం ఇసుక గురించి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, దగ్గర్లోని రీచ్ నుంచి ఎమ్మార్వో అనుమతి ద్వారా ఉచితంగా ఇసుకను పొందవచ్చని చెప్పారు. లబ్ధిదారులు ట్రాన్స్పోర్ట్ భరించుకొని ఇసుకను పొందవచ్చు అని చెప్పారు.సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, హౌసింగ్ అధికారులు విఠోబా, పర్వతాలు, పంచాయతీరాజ్ ఈఈ మల్లయ్య, ఎమ్మార్వోలు రమేష్ రెడ్డి, కిషన్, ఎంపీడీవోలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్తులపై అక్రమ కేసులు సరికాదు బిఎస్పీ



నాగర్ కర్నూల్ 17 (నిజం చెపుతాం )బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలిలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా ఇంచార్జ్ పృథ్వీరాజ్ మాట్లాడుతూ తెల్కపల్లి మండల కేంద్రములోని బీసీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినుల అస్వస్థత గురించి, విద్యార్థినులు తెలిపిన దాని ప్రకారం ఫుడ్ పాయిజన్ అనీ వార్త ప్రచురించిన జర్నలిస్టులపై అక్రమ కేసులు మోపడాన్ని బిఎస్పీ పార్టీ తీవ్రంగా ఖండిస్తూందనీ పేర్కొన్నారు. జర్నలిస్టుల వృత్తి వార్త సేకరణ, సేకరించిన దాన్ని ప్రచురించడమే అన్నారు. వార్త ప్రచురిస్తే అక్రమ కేసు నమోదు చేయడం, సమంజసం కాదని విమర్శించారు. ఒకవేళ ఫుడ్ పాయిజన్ కాకపోతే సంబంధిత ప్రిన్సిపాల్ లేదా డాక్టర్లు ఆ విషయాన్ని దృవీకరించి సమాజానికి తెలియజేయాలని అన్నారు. ప్రాథమిక చికిత్స ప్రయివేట్ హాస్పిటల్ లో అందించినప్పటికి, ఆ తర్వాత విద్యార్థినులను ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించాలి కదా అనీ ప్రశ్నించారు. ప్రభుత్వ గురుకులాలు నిషేధిత సంస్థలు కావు కదా అనీ గర్జించారు. ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగవ మూల స్తంభం అనీ స్పష్టం చేశారు. అట్లాగే అసెంబ్లీ అధ్యక్షులు కళ్యాణ్, బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సాయిబాబా లు మాట్లాడుతూ జరిగిన సంఘటనపై సమగ్ర దర్యాప్తు చేయకుండానే, జర్నలిస్టులపై కేసు నమోదు చేయడాన్ని దుయ్యబట్టారు. విధి నిర్వహణలో ప్రభుత్వ ఒత్తిడులకు, ప్రభుత్వ ఉద్యోగులు లోను కావొద్దు అనీ కోరారు. తక్షణమే జర్నలిస్టు లపై మోపిన అక్రమ కేసులను ఎత్తివేయాలనీ డిమాండ్ చేశారు. అట్లాగే త్వరలో తెల్కపల్లి బీసీ బాలికల గురుకుల పాఠశాలను బిఎస్పీ పార్టీ సందర్శిస్తుందనీ తెలిపారు. ఇ కార్యక్రమంలో బిఎస్పీ అసెంబ్లీ కమిటీ ప్రధాన కార్యదర్శి మదుపు నాగేష్ (నల్లవెల్ల

## ఆమనగల్ లో కేటీఆర్ సభను విజయవంతం చేయాలి


### - వెల్దండ మండల యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి



వెల్దండ ఫిబ్రవరి 17(నిజం చెప్పుతాం)ఆమనగల్ పట్టణంలో జరిగే రైతు దీక్ష మద్దతుగా బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రావడం జరుగుతుంది.రైతు దీక్ష కార్యక్రమానికి వెల్దండ మండల రైతులు ,ప్రజలు,పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరూ కూడా పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని మండల యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి కోరారు.

# మరిపెడ పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్ ఆకస్మిక తనిఖీ

### - జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్.
### - సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలి.
### - అక్రమ ఇసుక రవాణాకు నో ఛాన్స్.




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపిఎస్ మరిపెడ సర్కిల్ పోలీస్ స్టేషన్ నుఆకస్మికంగాసందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను స్టేషన్ లోపల 5%ూ%విధానాన్నిపరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడుపరిశుభ్రంగాఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలనిసూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు..సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠినంగా వ్యవహారించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్.ఐసతీష్ ఎస్.ఐ సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలను త్వరగా పరిష్కరించాలి

### - కలెక్టర్ ప్రావిణ్య



హనుమకొండ టౌన్ తేదీ: 17.02.2025(నిజం చెపుతాం) సోమవారం హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరం నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల వద్ద నుంచి వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య స్వీకరించారు. అట్టి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వైవి గణేష్, హనుమకొండ ఆర్డిఓ రమేష్ రాథోడ్ , పరకాల ఆర్డిఓ డాక్టర్ కే నారాయణ , డి ఆర్ డి ఓ మేన శ్రీను ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి నాట్యోత్సవంలో పాల్గొన్న గట్టు వేదశ్రీ

తొర్రూరు ఫిబ్రవరి 17 (నిజం చెప్పుతాం) తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన సినీ దర్శకుడు గట్టు నవీన్ కుమార్-శిరీష దంపతుల కుమార్తె గట్టు వేదశ్రీ హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో జరుగుతున్న తాండవ కృష్ణ భారతీయ నృత్యోత్సవ కార్యక్రమంలో పాల్గొని కూచిపూడి నృత్యం ప్రదర్శించారు. ఈ సందర్భంగా వేదశ్రీని గ్రామస్తులు, పాఠశాల బృందం తదితరులు అభినందించారు.




Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# విద్యార్థినీ, విద్యార్థులకు ఆహ్లాదకర మైన వాతావరణం లో విద్యాబోధనలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17, (నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లాలోని గూడూరు మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్, మహాత్మ జ్యోతిరావు పూలే హాస్టల్ (బాలికలు) లను ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయన వసతి గృహంలోని కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, స్టడీ రూమ్, టాయిలెట్స్, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు,ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం భోజనం, రాత్రిడిన్నర్, మెనూ ప్రకారం పక్కాగా అమలు చేయాలని నాణ్యమైన ఆహార పదార్థాలను వెంట వెంటనే తయారుచేసిఅందించాలన్నారు, విద్యాసంస్థలలో ఉత్తమ ప్రతిభ కనబరచడానికి ప్రతి సబ్జెక్టుల వారిగా ప్రత్యేక శ్రద్ధ వహించి పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య బోధనలు అందించాలన్నారు,పిల్లలకు షెడ్యూల్ ప్రకారము వైద్య పరీక్షలు





నిర్వహించాలన్నారు, వారి యొక్క వ్యక్తిగత వివరాలు, ఆరోగ్య విద్య విషయాలపై ప్రతినిత్యం గమనిస్తూ ఉండాలని వార్డెన్స్, సంబంధిత వెల్ఫేర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు,పిల్లలతో స్వయంగా మాట్లాడుతూ సబ్జెక్టుల వారిగా వివరాలుఅడిగితెలుసుకున్నారు, పట్టుదలకు చదివి మంచి ఫలితాలు సాధించాలని వారికి సూచించారు,భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటిస్తూ భోజనం సిద్ధం చేయాలన్నారు, వసతి గృహాల పరిసరాలలో సానిటేషన్ చేస్తూ పరిశుభ్రముగా ఉంచుకోవాలని సూచించారు, కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ శ్వేత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీరస్వామి, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# మరిపెడ పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్ ఆకస్మిక తనిఖీ




**- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్.**
**- సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలి.**
**- అక్రమ ఇసుక రవాణాకు నో ఛాన్స్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ మరిపెడ సర్కిల్ పోలీస్ స్టేషన్ నుఆకస్మికంగాసందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను స్టేషన్ లోపల 5%ూ%విధానాన్నిపరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడుపరిశుభ్రంగాఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలనిసూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు..సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠినంగా వ్యవహరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్.ఐసతీష్ ఎస్.ఐ సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో నేత్రవైద్య నిపుణులచే కంటి పరీక్షలు

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్, జి మురళీధర్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి17, (నిజం న్యూస్) కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్స్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు తో కలిసి సోమవారం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లోని కంటి పరీక్షల కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ, గతంలో కంటి పరీక్షలు చేసిన స్కూల్ చిల్డ్రన్స్, జిల్లాలో 970 మందిని గుర్తించి, తిరిగి మరల పరీక్షలు నిర్వహించి, వారిలో ఎవరికైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించి, అవసరమైన కంటి అద్దాలు ఇవ్వడం కోసం జిల్లాలో రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలోవైద్యాధికారులచేపిల్లలందరినీ పరీక్షించి, కంటి చూపు ప్రాబ్లం ఉన్న వారిని అందరిని 102 వాహనంలో, ఆర్ బి ఎస్ కే వాహనంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో నిపుణులైన నేత్ర వైద్య నిపుణులచే కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన అద్దాలుఅందచేయబడతాయని, అదేవిధంగా ఇంకా ఎక్కువ ప్రాబ్లం ఉన్న చే, శస్త్ర చికిత్సలు అవసరం వారికి వరంగల్ రీజినల్ ఐ హాస్పిటల్ గాని , హైదరాబాద్ సరోజినీ దేవి హాస్పిటల్ గానీ రెఫర్ చేయడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా ఈ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు,వైద్యాధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ వెంకట్ రాములు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకట్ లకావత్, డాక్టర్ శ్రీ కుమార్ డాక్టర్ శ్రీధర్, డాక్టర్ రానా ప్రతాప్, డాక్టర్ హర్షవర్ధన్ ఆర్ ఎం, జిల్లాలోని ఆప్తాలమిక్ ఆఫీసర్స్ సుబ్బలక్ష్మి బాలాజీ,కృష్ణ, రామకృష్ణ సబ్ యూనిట్ ఆఫీసర్,జోష్న, రాజ్ కుమార్, డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల అమలు కోసం పోరాడుదాం...

**- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మండల వెంకన్న డిమాండ్**
**- ఫిబ్రవరి 20 న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదంచేయండి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17, (నిజం న్యూస్)కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలనీ కోరుతూ ఫిబ్రవరి 20 వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ కోరుతూ మహబూబాబాద్ పట్టణంలోని మాధవన నగర్ కాలనీలోపోస్టర్లు ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ముఖ్య వక్తగా సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మండల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ, ఎన్నికలలో కాంగ్రెస్ ఇచ్చిన 6



గ్యారంటీలను 100 రోజులలో అమలు చేస్తామని చెప్పి నేటికీ 14 నెలలు అయినా ఇప్పటివరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తప్ప ఏ ఒక్క గ్యారెంటీలను కూడా పూర్తిగా అమలు చేయలేదని, రైతు ల రుణాల మాఫి చేయలేదని , కౌలు రైతు లకి రైతు బంధు కూడా వేయలేదని,ఒక్క ఇంధిరమ్మ ఇళ్ళు కూడా మంజూరు చేయలేదని, వృద్దుల, వితంతు, వికలాంగుల పెన్షన్ ఇంకా పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆరు గ్యారంటీలనుఅమలుచేయకుంటే తెలంగాణ లో ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తా మనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సామ పాపయ్య బట్టు చైతన్య ఐ ఎఫ్ టి యు జిల్లా కోశాధికారి తెలబోయిన లక్ష్మయ్య కాలనీవాసులు అల్లి ఏకాంబరం, గువ్వ శ్రీను, కందుకూరి శ్రీను, జయలచ్చుమ్మ, చిల్ల ఉప్పలయ్య, పట్టాభి, మల్లేశం, సుధాకర్, భాగ్యమ్మ, హైమా, యాకయ్య, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

మహాదేవపూర్ (భూపాలపల్లి)ఫిబ్రవరి 17 (నిజం చెపుతాం)ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు చర్యలు చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం మహాదేవ్ పూర్ మండలం బొమ్మాపూర్ ఇసుక క్వారీతో పాటు కాటారం మండలం మద్దులపల్లి చెక్ పోస్ట్ ను ఎస్పి ఆకస్మిక తనిఖి చేపట్టారు. ఈ సందర్భంగా క్వారీలో గల ఇసుక నిల్వలపై ఆరా తీసి, క్వారీ ఆఫీసులో ఉన్న రికార్డు పుస్తకాలను పరిశీలించినారు. క్వారీలో ఎటువంటి అక్రమాలకు పాల్పడిన, జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్దానం లాంటి ఉల్లంఘన లకు పాల్పడితే కఠిన చర్యలు



తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో అనుమతి లేకుండా ఇసుకను తరలించడం, అక్రమంగా నిల్వ చేయడం వంటి కార్యకలాపాలను నిరోధించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక దాడులు నిర్వహిస్తోందని, ఇప్పటికే అనేక ప్రాంతాల్లో దాడులు చేసి, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్పి తెలిపారు.ఇసుక అక్రమ రవాణా చేసేవారిపై ప్రివెన్షన్ ఆఫ్ డ్యామేజ్ టు పబ్లిక్ ప్రాపర్టీ (పిడిపిపి) చట్టం, మైన్స్ అండ్ మినరల్స్ చట్టం (మైన్స్ అండ్ మినరల్స్) ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పి హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతంలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక తవ్వకాలు చేపట్టాలని, తెలిపారు. అక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్ట పరంగాచర్యలు తీసుకుంటామని ఎస్పీ అన్నారు.

# సేవాలాల్ మహారాజ్ మార్గాన్ని అనుసరించాలి

**- లంబాడీలను స్థిరనివాసులుగా మార్చిన మహనీయుడు.**
**- బంజారాలను ధర్మం వైపు నడిపించిన గొప్ప సంస్కర్త.**
**- నెల్లికుదురు మండలం బోటిమీద తండాలో సంత్ శ్రీ సేవాలాల్ - మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నడాక్టర్ వివేక్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17,( నిజం న్యాన్ )వంవాబాబాబాద్ నియోజకవర్గంలోని, నెల్లికుదూరు మండలం బోటిమీది తండలో ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు వీరన్న నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా 286 వ సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ జయంతి సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్ హాజరై



అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.అనంతరం డాక్టర్ వివేక్ మాట్లాడుతూ, సంచార జాతులు ఉన్న బంజారాలను విద్య, వైద్య, వ్యవసాయ, పశుపోషణ లాంటి అంశాలపై అవగాహన కల్పించి ఆర్థిక బలోపేతం కావాలని సేవాలాల్ చూపిన మార్గాన్ని అనుసరించాలని వివేక్ అన్నారు.. బంజారా ప్రజలు సుఖశాంతులతో ఉండాలని పశుపక్షాదులు బాగుండాలని సేవాలాల్ మహారాజ్ కోరుకున్నారని చెప్పారు. బంజారాలు ఒకే దగ్గర ఉండాలని సమస్యలను ఐక్యంగా ఉండి పరిష్కరించుకోవాలని సేవాలాల్ సూచించారని తెలిపారు ఆయన సూచించిన మార్గంలో బంజారాలో పయనించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్,సీనియర్ జర్నలిస్ట్ డి వై గిరీ, గోర్ సీక్వాడి కో ఆర్డినేటర్ హాట్య నాయక్,లంబాడీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ (ఎల్ ఎస్ ఓ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గుగులోతు శివవర్మ నాయక్, విష్ణు నాయక్,రమూర్తి నాయక్,భిచు నాయక్, రవి నాయక్, హరి చోవాన్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన ఇంటర్ విద్యాశాఖ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య

తొర్రూరు ఫిబ్రవరి 17 (నిజం చెప్పుతాం) తెలంగాణ ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఇంటర్ విద్యాశాఖ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు మార్చిలో జరిగే వార్షిక పరీక్షల్లో విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని కోరారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలను కాపాడుకోవడమే అధ్యాపకుల ప్రథమ కర్తవ్యం అని అన్నారు. చదువుల్లో తక్కువ సామర్థ్యం కనబరిచిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు. వారు ఫెయిల్ కాకుండా ఉత్తీర్ణత సాధించేలా పరీక్షలకు సంసిద్ధం చేయాలని కోరారు. ఈ



కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టి గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నారాయణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గో%శీ%టి రవి,రాష్ట్ర ఉపాధ్యక్షులు హర్షం జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో ఘనంగా పెద్దగట్టు లింగమంతుల జాతర

**-భక్తుల పూజలు.**

బయ్యారం:షి బ్రవరి. 17.(నిజం చెపుతాం )బయ్యారం మండల కేంద్రంలోని జగ్గు తండ పంచాయతీ పరిధిలో పాకాల వాగు సమీపంలోని పెద్దగట్టు లింగమంతుల జాతర సోమవారం భక్తులు దేవాలయానికి చేరుకొని పూజలు నిర్వహించారు.



యాదవులకు ఆరాధ్య దైవమైన లింగమంతుల దేవుడికి ప్రత్యేకంగా పూల గంపలతో,గజ్జెల లాగులు ధరించి శివనామస్మరణలో లింగమయ్య తలుచుకుంటూ ..గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా ఆదివారం రాత్రి యాదవ్ భక్తులు,మహిళలు లింగమంతుల గుడికి చేరుకొని చౌడమ్మ, నాగదేవత కు వారి మొక్కులు నిర్వహించారు.సోమవారం తమ బంధువులతో ఇష్టం బంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు మండలంలో పలు గ్రామాల నుండి బారీ ఎత్తున తరలి వచ్చి పూజలు నిర్వహించారు.

# గోగుల జయశ్రీ భౌతిక కాయం పై పూల మాలలు వేసిన నివాళులు అర్పించిన బీసీ సంఘం నాయకులు

**- వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఫిబ్రవరి 17(నిజం న్యూస్)వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో బిజెపి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రామరెడ్డి, బిజెపి పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తల్లి గారైనా గోగుల జయశ్రీ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందగా ఆమె పార్థివదేహంపై బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ



కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, నాయకులు మంద మల్లేశం ముదిరాజ్, శీరంశెట్టి రాజేందర్ లు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు

బయ్యారం:ఫిబ్రవరి.17.(నిజం చెపుతాం )బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాత గణేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణుల కెసిఆర్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం పార్టీ శ్రేణులు ఒకరికొకరు కేకు



తినిపించుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మాట్లాడుతూ కెసిఆర్ పాలన వస్తేనే ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన విషయం ప్రజలందరూ చూస్తున్నారని అతి తొందరలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు స్వస్తి చెప్పి వచ్చే స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,పెద్దఎత్తున మండల ప్రజలు పాల్గొన్నారు.

# పలు కన్సల్టేటివ్ కమిటీలకు ప్రతినిధిగా సానా సతీష్ బాబు



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 17 :-ఎంపీగా రాజ్యసభలో అడుగుపెట్టిన సానా సతీష్ బాబుకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోంది. కేంద్రం పరిధిలోని అనేక సంస్థల సలహాదారుల మండళ్ళకు ప్రతినిధిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయా సంస్థలు, శాఖల నుంచి ఎంపీ సానా సతీష్ బాబుకు లేఖలు అందాయి. దక్షిణ మధ్య రైల్వే అధికారులు తమ పరిధిలోని జోనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ ప్రతినిధిగా నియమిస్తూ సర్క్యులర్ జారీ చేసారు. అలాగే, పబ్లిక్ గ్రీవెన్స్, లా అండ్ జస్టిస్ సలహా కమిటీల్లో కూడా ఎంపీ సానా సతీష్ బాబుకు చోటు దక్కింది. పెట్రోలియం సహజవాయువు మంత్రిత్వ శాఖ సలహా కమిటీకి సభ్యునిగా నియమించారు. స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ మంత్రిత్వ శాఖ తన పరిధిలోని హిందీ సలహాకార్ సమితికి సభ్యునిగా నియమిస్తూ సానా సతీష్ బాబుకు సర్క్యులర్ పంపింది. ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున సలహా మండళ్లలో తన పాత్ర బాధ్యతాయుతంగా ఉంటుందని సానా సతీష్ బాబు తెలిపారు. ప్రజల పక్షాన మెరుగైన సేవలు అందించేలా ఆయా శాఖలకు సూచనలు, సలహాలు అందజేస్తానని పేర్కొన్నారు

# నిబంధనలు పాటించాలి ఆటో డ్రైవర్ల పై స్పెషల్ డ్రైవ్

**- 98 ఆటోలు సీజ్**

**- ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన ఎస్పీ బిందు మాధవ్**





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి17:-కాకినాడ జిల్లాలో ఉన్న ఆటో డ్రైవర్లు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ సూచనలతో ట్రాఫిక్ 1%ఽ%2 పోలీసులు స్మార్ట్ సిటీ నగరంలో ఓవర్ లోడ్ ప్యాసింజర్ ఓవర్ లోడ్ స్కూల్ చిల్డ్రన్స్ ఆటోలపై సరైన డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ లేని ఆటోలపై ఓవర్ స్పీడ్ %ఽ% నెగ్లిజెన్సీ డ్రైవింగ్ ఆటోలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఆ స్పెషల్ డ్రైవ్ లో ఉదయం 7 గంటల నుండి స్పెషల్ డ్రైవ్ నిర్వహించగా సుమారు 98 ఆటోలు సీజ్ చేసి కేసు నమోదు చేసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ,ప్రధాన రహదారులపై ఆటోలను నిర్లక్ష్యంగా నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ,ఆటోలలో పరిధికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని డ్రైవర్లకు సూచించారు. ప్రతి డ్రైవర్ తమ ఆటోపై సీరియల్ నెంబర్, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆటో ఎక్కే మహిళల పట్ల మర్యాదగా నడుచుకోవాలన్నారు. మహిళల పట్ల దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. హైవే ల పట్ల ప్రభుత్వ నిబంధనలు పాటించాలని గుర్తు చేశారు. ఆటో డ్రైవ్ చేసేటప్పుడు డ్రైవర్ తమ కుటుంబాన్ని ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. మైనర్ పిల్లలను ఆటోలలో ఎక్కించుకుని పనికి తీసుకువెళితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆటోలో పరిమితికి నుంచి స్కూల్ పిల్లలను ప్యాసింజర్ ని ఎక్కించరాదని అంతేకాక ఆటోలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా తమ పనులు చేసుకోవాలని డ్రైవర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో 1 వ పట్టణ సి ఐ ఎం రమేష్, 2వ పట్టణ ట్రాఫిక్ సిఐ డి రామారావు, ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీకి బీసీలే వెన్నుదన్ను...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 17: -తెలుగుదేశం పార్టీకి ఆది నుండి బీసీలే వెన్నుదన్నుగా నిలిచారని అందువల్ల టీడీపీ కూటమి ప్రభుత్వంకు మద్దతు ఇచ్చిన పేరాబత్తుల రాజశేఖరంను ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజవర్గం నుంచి శాసనమండలికి పంపాలని కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం రాత్రి కాకినాడలోని కాస్మోపాలిటన్ క్లబ్లో కాకినాడ జిల్లా బీసీల ఆత్మీయ సమావేశం బీసీ నాయకుడు పప్పు దుర్గా రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో జ్యోతుల నవీన్ కాకినాడ సిటీ, రూరల్ ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), పంతం వెంకటేశ్వరరావు (నానాజీ)లు ప్రసంగించారు టీడీపీకి బీసీల మద్దతు ఎప్పుడూ ఉంటుందని అదే విధానాన్ని కొనసాగించాలని వారు కోరారు. టీడీపీని ఆదరించిన నాటినుండి బీసీలకు సముచిత స్థానం కల్పించిందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కలిసి భావితరాలకు సంక్షేమం కోసం ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. రాజశేఖరంకు మొదటి ప్రాధాన్య ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకినాడ సూపర్ బజార్ చైర్మన్ ప్రెసింగి ఆదినారాయణ, బీసీ నాయకులు సుందరపల్లి గోపాలకృష్ణ, గదుల సాయిబాబా, ఎండి జవహర్ ఆలీ, నామాల సత్యనారాయణ, కడలి సత్యమూర్తి, ఏవిడి మెంటారావు, వెల్ల పాపారావు, గణేష్, సురేష్, పొన్నగంటి సత్యనారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ వ్యవసాయ,కార్మిక సంఘం సమావేశం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం),ఫిబ్రవరి 8:నిజం చెపుతాం న్యూస్.. ఫిబ్రవరి 24న గుంటూరు జిల్లా తాడేపల్లి బైపాస్ ఫీడర్ రోడ్డులో గ్రామీణాభివృద్ధి శాఖా కమిషనర్ ఆఫీసు ముందు ధర్నాకు వ్యవసాయ కూలీలంతా పెద్ద ఎత్తున పాల్గొనాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం స్థానిక చెలికాని రామారావు భవన్ లో వ్యవసాయ కార్మికసంఘ%శీ% జిల్లా ముఖ్య ల సమావేశము జిల్లా అధ్యక్షులు వెంకటేష్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ...ఉపాధి హామీలో 200 రోజులు పనిదినాలు కల్పించి, రోజు వేతనం రు.700 ఇవ్వాలని డిమాండ్ చేసారు .మెటీరియల్ కాంపోనెంట్లు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.వలసలు ఆపాలని, ఉన్న గ్రామాల్లోనే పనులు కల్పించాలని ఎన్నో ఏళ్లుగా పోరాడి ఉపాధి హామీ చట్టం సాధించి కూలీలకు అందుబాటులోకి వచ్చేలా మన ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ సంఘం ఉద్యమిస్తోందన్నారు. సరియైన ఉపాధి లేక వ్యవసాయ కూలీలువలస బాట పట్టారన్నారు. ఉపాధి కూలీల చేత చేయించాల్సిన పనులను కాంట్రాక్టర్లతో, యంత్రాలతో చేయిస్తూ, పేదల కడుపులు కొడుతున్నారు. ఉపాధి హామీ పనులకోసం అధికారుల చుట్టూ తిరిగినా పనులు కల్పించడం లేదన్నారు. చేసిన పనికి నెలలు తరబడి బిల్లులు చెల్లించడం లేదన్నారు. కూలీలకు నేటికీ మన రాష్ట్రంలో చేసిన పనికి ఉపాధి హామీలో కోట్లాది రూపాయలు బకాయిలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా రాయలసీమ, ఉత్తరాంధ్ర ఇంకా కోస్తా జిల్లాల్లో గ్రామాలకు, గ్రామాలే ఖాళీ అవుతున్నాయన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధి హామీలో కూలిరేట్లు, వ్యవసాయ పని దినాలు తగ్గడం వలన ఉపాధి పని దినాలు పెంచాల్సిన అవసరం ఉంది అన్నారు. మెటీరియల్ కాంపోనెంట్లు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరించాలని పథకంలో నిధులు పక్కదారి పట్టకుండా కూలీల భద్రత కోసమే వచ్చిన ఈ పథకంలోని నిధులన్నీ వారికే కేటాయించాలన్నారు.కుటుంబ జాబ్ కార్డుతో నిమిత్తం లేకుండా జాబ్ కార్డు లో పేరు ఉన్న ప్రతి వ్యక్తికి.ప్రతి వయోజనుడికి విడిగా జాబ్కార్డ్ ఇవ్వాలన్నారు.ప్రతి గ్రూపుకి పని కల్పించాలని, పని కల్పించకపోతే 'ఉపాధి భృతి'గా సంవత్సరంలో ప్రతికూలీకి రూ. 12 వేలు ఇవ్వాలన్నారు. పని ప్రదేశాలలో టెంట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని, మజ్జిగ ప్యాకెట్లు తప్పనిసరిగా అందజేయాలన్నారు.పని ప్రదేశంలో ప్రమాదాల్లో మరణిస్తే 10 లక్షలు ఎక్స్రేషియో ఇవ్వాలన్నారు. వడదెబ్బ, గాయాల పాలైతే మెరుగైన ఆరోగ్య సేవలు అందించి, కోలుకునేవరకు ఉపాధి వేతనం చెల్లించాలన్నారు.ఉపాధి హామీలో పనిచేసే క్షేత్రస్థాయి సిబ్బందిపై రాజకీయ పక్షపాతాలు ఆపాలన్నారు. . ఉద్యోగ భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఉపాధి పనులపై ప్రతి గ్రామంలో మైక్ ప్రచారం జరగాలని . గ్రామ సభల్లో పనులు ఎంపికచేసి బహిరంగంగా వెల్లడించాలన్నారు.మండల స్థాయిలో వ్యవసాయ కార్మిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి కె సత్తిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు కానీ ఇంతవరకు అమలు కాలేదు ఇప్పటకే సీపీఐ రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ల స్థలాలు కొరకు వేలాది దరఖాస్తులు వచ్చాయని సీపీఐ బి కె ఎం యు కలిసి ప్రజల వద్దకు వెళ్లాలని సత్తిబాబు సూచించారు బి కె ఎం యు నిర్మాణాన్ని జిల్లాలో వేగవంతం చేయాలని పిలుపు నిచ్చారు అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె రామకృష్ణ, బి కె ఎం యూ కన్వీనర్ పి రాము, వ్యవసాయ కార్మిక నాయకులు బాబ్జీ, దివిలి రవి, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్సి ఎన్నికల సందర్బంగా పోలింగ్ బూత్ లను పరిశీలించిన ఈస్ట్ జోన్ డిఎస్పి



నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(కాకినాడ): ఫిబ్రవరి 27 వ తారీఖున జరగనున్న గ్రాడ్యుయేట్, యంఎల్సి ఎన్నికల సందర్భంగా సోమవారం ఈస్ట్ జోన్ డిఎస్పి శ్రీమతి బి.విద్య ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా,అనపర్తి నియోజకవర్గం, రంగంపేట గ్రామం లోగల గవర్నమెంట్ హై స్కూల్ లో ఉన్న రెండు పోలింగ్ బూత్ లను ఆమె పరిశీలించారు. అనంతరం సిబ్బంది కి ఎన్నికల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సూచనలు, సలహాలను ఆమె సిబ్బందికి తెలియచేశారు.


# అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని ధర్నా...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు)ఫిబ్రవరి 17: -అంగన్వాడీ వర్కర్ల రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం కాకినాడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ, అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి ఎం రమణమ్మ, ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు నీరజ, జ్యోతి, రాజేశ్వరిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్ల సమస్యల పరిష్కారంలో చొరవ చూపించాలని తక్షణమే గ్రాడ్యుటి అమలు చేయాలని, పెరిగిన ధరలు కనుగొనంగా వేతనాలు పెంచాలని కోరారు. ఏళ్ల తరబడి మినీ సెంటర్లలో మెయిన్ సెంటర్లుగా చేయాలని పోరాటం చేస్తున్న ప్రభుత్వాలు చేస్తున్నామని చెప్తున్నా గానీ ఆచరణలో మెయిన్ సెంటర్లుగా చేయట్లేదన్నారు. మెనూ చార్జీలను పెంపుదల చేసి ఇవ్వాలన్నారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న అంగనవాడీల పోరాటం చూసి రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, గత ప్రభుత్వం హయాంలో రాసుకున్న మినిట్స్లో అంగీకరించిన అంశాలను అమలు చేయాలని అన్నారు. అంగనవాడి వర్కర్ల సమస్యల పరిష్కారం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడానికి సిద్ధపడుతున్నామని వారు అన్నారు. ధర్నా అనంతరం ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ ఏ జ్యోతికి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రమ, విజయ, మున్ని, సరోజ, ఏ కనకదుర్గ, డి మేరీ రత్నం, జి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# రాజ రాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఆరాధన

**- కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే**



బాపట్ల ( నిజం చెపుతాం)బాపట్ల మండలం జిల్లెళ్ళమూడి మాతా శ్రీ అనసూయ రాజ రాజేశ్వరి అమ్మ వారి దేవాలయంలో నాన్న గారి ఆరాధన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు . ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రూపానంద రెడ్డి , బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసామి రెడ్డి పలువురు కూటమి నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# భూభాదితులు జయరామిరెడ్డి పై సబ్ కలెక్టర్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదులు చేయండి

**-ఇక ముందు రిజిస్ట్రేషన్ల నిలుపుదలకు ఎమ్మెల్యే పార్థసారథి ఉత్తరం**



ఆదోని ఫిబ్రవరి 17 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్) పట్టణంలో భూ కబ్జాలకు అక్రమ రిజిస్ట్రేషన్ల కు ఎవ్వరూ అడ్డుకట్ట వెయ్యలేకపోతున్నారు గత ప్రభుత్వంలో ఉన్న వైసీపీ నాయకులు చేసిన భూ కబ్జాల తో ప్రజలు మార్పు కోరుకున్నారు 2024 సాధారణ ఎన్నికల్లో కూటమిలో భాగంగా సీటు బీజేపీ కి కేటాయించడంతో డాక్టర్ పార్థసారథి ఎన్నికల సమయంలో కేవలం కొద్దీ రోజుల్లోనే ప్రజల్లో మంచి అభిమానం సంపాదించుకున్నారు భూ కబ్జాలకు అక్రమ రిజిస్ట్రేషన్లకు తావులేకుండా చేస్తానని మాట ఇచ్చారు అయినప్పటికీ ఎన్నడూ లేని విధంగా కూటమి పాలనలో కొందరు ఆధార్ ను మార్చి అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకున్న సంఘటనలు పట్టణంలో సంచలనంగా మారాయి ఎమ్మెల్యే పార్థసారథి జగనన్న కాలనీ భూ కుంభకోణంలో కొంతమంది వైసీపీ నాయకులు రెవెన్యూ అధికారి జయరామిరెడ్డి పై కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో ఆఅధికారిపై విచారణ చేసి నివేదిక ఇవ్వాలని సబ్ కలెక్టర్ కు ఆదేశాలు జారీచేశారు అయినప్పటికీ పట్టణంలో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్లు కబ్జాలు రోజురోజుకు ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయి కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటికీ ఆదోనిలో అక్రమ రిజిస్ట్రేషన్లు ఆగడం లేదు ఇన్ని జరుగుతున్న వెనకనుండి నడిపిస్తున్న ప్రధాన నిందితులు మాత్రం తప్పించుకున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు గత ప్రభుత్వంలో మండగిరి పంచాయతీ లో ఉన్న సర్వే నెంబర్ 447 సంబంధించిన భూ యజమానులు సోమవారం ఎమ్మెల్యే ను కలిసి న్యాయం చేయాలని కోరారు 2.27 సెంట్ల భూమిని వేరే వారు తమకు తెలియకుండా అక్రమంగా రిజిస్టర్ చేసుకున్నారని గతంలో ఉన్న విఆర్వో జయరామి రెడ్డి దగ్గరకు వెళ్లి 447 లో ఉన్న 2.77 ఎకరాల భూమి తమ పెద్దలది అని ఇతరులకు రికార్డులు ఎలా మార్చుతారని విఆర్వోను భాదితులు నిలదీయడం జరిగిందని అయితే ఆయన మాట్లాడుతూ మీ పేరుతో కేవలం 7 సెంట్లు మాత్రమే ఉందని కావాలంటే చేసుకో లేదంటే వెళ్లి పోండని నిర్లక్ష్యంగా మాట్లాడడం జరిగిందని భాదితులు తెలిపారు ఇలాంటి భాదితులు డివిజన్లలో ఎవరు ఉన్న నేరుగా కానీ పోస్టు ద్వారా కానీ సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు పత్రాలను ఇవ్వాలని కోరారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక సాధారణ విఆర్వో ఖరీదైన కార్లలో తిరుగుతున్నాడంటే ఏ స్థాయిలో అవినీతికి పాల్పడ్డాడో తెలుస్తోందని అన్నారు ఇలాంటి వారిని ప్రభుత్వం ఉద్యోగం నుండి తొలగించే అవకాశాలు ఉన్నాయని మిగిలిన ఉద్యోగులైనా బయపడతారని అన్నారు మాజీ ఎమ్మెల్యే వై సాయిప్రసాద్ రెడ్డి కబ్జా దారులకు అండగా ఉండి ఇలాంటి అమాయక ప్రజలను మోసం చేసారని ఆదోని పట్టణంలో ఇలాంటివి కోకొల్లలు ఉన్నాయని కోట్లాది రూపాయాలు భూముల కొట్టేసిన వారు దర్జాగా బ్రతుకుతున్నారని భూములను పోగొట్టుకున్న వారు కోర్టుల చుట్టూ తిరుతున్నారని అందరికి న్యాయం చేయాలన్నదే నాద్యేయం అని కనీసం కొంతమంది కైనా న్యాయం జరిగితే నా జన్మధన్యం అవుతుందన్నారు ఇలాంటి బడుగు బహీన వర్గాలను ఆడిచివేస్తు న్నారన్నారన్నారు బాధిత ప్రజలు ఇప్పటికైనా బయటికి వచ్చి ఫిర్యాధులు ఇవ్వాలని కోరారు

## హలో వాల్మీకి..చలో అనంతపురం..



నిజం చొప్పుతాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర ఫిబ్రవరి 17 వాల్మీకులను ఎస్టీ లో చేర్చాలని కోరుతూ మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి ఆధ్వర్యంలో అనంతపురం లో నిర్వహిస్తున్న ర్యాలీ ని విజయవంతం చేసేందుకు రాష్ట్ర నాయకులు పులి కొండన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేశ్వరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి పవన్ గోపాల్ ఆదేశాల మేరకు కొలిమిగుండ్ల, రామాపురం, సుంకేసుల, పెట్నీకోట గ్రామాల నుండి చలో అనంతపురం ఎస్టీ సాధిద్దాం అనే కార్యక్రమాన్ని సోమవారం నాడు విజయవంతం చేసేందుకు నంద్యాల జిల్లా నుండి పలువురు వాల్మీకులు బయలుదేరారు.ఈ సందర్బంగా పులి కొండన్న మాట్లాడుతూ 2017లో అప్పటి ప్రభుత్వం వాల్మీకిలను ఎస్టీ లో చేర్చేందుకు కమిటీ వేసి తీర్మానం చేసి చేతులు దులుపుకుందని, ఇప్పుడు అదే ప్రభుత్వం కేంద్ర సహకారం తో అధికారం లో ఉంది కాబట్టి వాల్మీకుల కు న్యాయం చేయాలని కోరారు. రాష్ట్ర అధికార ప్రతినిధి మాట్లాడుతూ రాష్ట్రం లో ఉమ్మడి 13జిల్లాలలో ఐదు జిల్లాలు ఎస్టీ లుగా మిగిలిన ఎనిమిది జిల్లాలో బిసి లుగా కొనసాగుతున్నారని ఒకే రాష్టం లో ఇలా వేరు బంధనం గా వాల్మీకిలను విభజించి వాల్మీకిలను పాలిస్తున్నారని తెలిపారు.కుల వృత్తి లేకుండా అడవి నుండి బయటకు వచ్చిన వాల్మీకి బోయ లను ప్రభుత్వం వెంటనే ఎస్టీ లో చేర్చాలని కోరారు.ఈ కార్యక్రమం లో కొలిమిగుండ్ల,నంద్యాల, వుకు,పాణ్యం,మండలాల వాల్మీకులు భూపాల్, మద్దిలేటి, మహేష్, శ్రీను, వెంకటరమణ, మహేష్, మద్దిలేటి, గజ్జల పెద్దయ్య,తదితర వాల్మీకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా హైటెక్స్ లో రాగం వారి వివాహ మహోత్సవం



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 17 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ సుజాత యాదవ్ దంపతుల ప్రథమ కుమారుడు రాగం అనిరుద్ యాదవ్, జాగృతి సాయి వివాహం హైదరాబాద్ లోని హైటెక్స్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఆదివారం ఉదయం 8.19 నిమిషాలకు ఈ జంట మూడుముళ్ల బంధంతో ఒకటి అయ్యారు. హైదరాబాద్ హైటెక్స్ లో వివాహమహోత్సవ వేడుకకు రాజకీయ నాయకులు ప్రముఖులతో పాటు పారిశ్రామిక వేత్తలు,ఇరుగుపొరుగు రాష్ట్రాల నుంచి ప్రముఖులంతా విచ్చేసారు. పారిశ్రామిక దిగ్గజాలు ఈ వేడుకకు హాజరవుతుండడంతో భారీగా రక్షణ వలయాల్ని కూడా ఈ వేడుకల్లో ఏర్పాటు చేశారు. వేకువజాము 7 గం.ల నుంచే హైటెక్స్‌లో అతిధులతో పరిణయం హడావుడి మొదలైంది. ప్రముఖులంతా ఈ వివాహానికి హాజరయ్యి...వధూవరులకు తమ శుభాకాంక్షలు తెలియచేశారు. రాగం నాగేందర్ యాదవ్ వివాహానికి వచ్చిన ప్రముఖులను అందరినీ పలకరిస్తూ వివాహ వేడుకను అందంగా జరిగేలా చర్యలు చేపట్టారు. ఈ వేడుకకు రాజకీయ ప్రముఖులతో పాటు ఆయన అభిమానుల భారీ సంఖ్య రాకతో సందడి నెలకొంది. వివాహ వేడుకకు రాజకీయ ప్రముఖులు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపి రఘునందన్ రావు, ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, పిఏసీ చైర్మెన్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, ఎంపి అనిల్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్, మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి, మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్, మాజీ ఎంపి హన్మంత్ రావు, గౌరవ పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఎంబిసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్, మన్నే సతీష్ , ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్యే సునీత లక్ష్మా రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్ పర్సన్ శివసేన రెడ్డి, తదితర డివిజన్ల కార్పొరేటర్లు, ఇతర పోలీస్ డిపార్ట్మెంట్ ఉన్నత అధికారులు పలువురు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఘణంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



అంబర్పేట్: జనవరి( నిజం చెపుతాం ) అంబర్ పెట్ డివిజన్ పటేల్ నగర్ చౌరస్తాలో లిఅంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా కార్పొరేటర్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు మైనార్టీ నాయకులు పార్టీ అనుబంధ సంస్థ సభ్యులు,జిహెచ్ఎంసి పారిశుద్ధ సిబ్బందితో కలిసి పటేల్ నగర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి పారిశుద్ధ సిబ్బందికి పండ్లని పంచడం జరిగింది, అనంతరం మలక్ పేట్ లోని బధిరుల ఆశ్రమ పాఠశాలలో ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్ సూచనల మేరకు కెసిఆర్ జన్మదిన పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కెసిఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి,మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ అణచివేత వైఖరి అవలంబిస్తుందని కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే జిహెచ్ఎంసి సిబ్బందిచే తొలగింప చేశారని, మీరు ఎన్ని కుట్రలు పన్నిన కేసీఆర్ యావత్ తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్నాడని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర

# అంగరంగ వైభవంగా ఆంధ్రా షిర్డీ సాయినాధుని 20వ వార్షికోత్సవ వేడుకలు

నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి,ఫిబ్రవరి:17 తూర్పు గోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురగ్రామం కెనాల్ రోడ్డులో ఆహ్లాద కరమైన వాతావరణంలో అతి సుందరాతిసుందరంగా నిర్మాణమై భక్తులు కోరిన కోర్కెలు తీర్చే ఆంధ్ర షిర్డీ సాయినాధునిగా పేరుగాంచిన బాబావారి 20వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు,రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది భక్తులు బాబావారిని దర్శించుకోవడం కోసం వచ్చారు.ఉదయం 5.15నిముషాలుకు కాకడ హారతితో మొదలై గణపతి పూజ, గణపతి హెూమంఉదయం 8గంటలకు1008లీటర్లు ఆవుపాలుతో స్వామివారికి అభిషేకం జరుగుతుంది. భక్తులు స్వయంగా తమ చేతులతో స్వామి పాలాభిషేకం చేసుకుని భక్తిశ్రద్ధలతో దర్శనం చేసుకున్నారు. అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గ్రామ ఎన్డీఏ నాయకులు,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి దంపతులు, గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ప్రముఖులు బాబావారిని దర్శనం చేసుకున్నారు.ఉదయం 11గంటల నుండి భారీ అన్నప్రసాదం సమారాధాన కార్యక్రమం మొదలయింది,మధ్యాహ్నం 2గంటలకు బలభద్రపురం గ్రామపుర వీధుల్లో భక్తుల దర్శనార్థం రథంపై బాబావారి గ్రామోత్సవం జరిగింది.సాయంత్రం కనులు మెరిమిట్లుగొలుపే బాణాసంచా కాల్పులు జరిగాయి.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ సబ్బేళ్ల పురుషోత్తమ రెడ్డి మాట్లాడుతూ దూర ప్రాంతాలు నుండి వచ్చే భక్తులుకి ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని,స్వామి వారి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి బాబా వారు వార్షికోత్సవ వేడుకలులో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారని గత 20 సంవత్సరాలనుండి ఆలయ సంప్రదాయ ప్రకారం బాబావారి వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులుకు, పారిశ్రామికవేత్తలుకు,నాయకులుకు,జర్నలిస్ట్ మిత్రులుకు కమిటీ చైర్మన్ పురుషోత్తం రెడ్డి ఆలయకమిటీవారు శాలువాతో సత్కారించి,ప్రసాదం అందచేశాసారు,ఈ వార్షికోత్సవ కార్యక్రమనికి విచ్చేసిన భక్తులుకు,పెద్దలుకు,మీడియావారందరి కృ



# 78 ఏళ్ల స్వాతంత్ర భారతంలో తమ మానానికి రక్షణ కల్పించాలంటూ రోడ్డేక్కిన విద్యార్థినులు

### - ఒక మహిళా ఎమ్మెల్యే ఇలాకా, జిల్లా కేంద్రానికి అతి సమీపంలో దారుణ సంఘటనలు

నిజం చెపుతాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర ఫిబ్రవరి 17అత్యున్నతమైన సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థినుల బాత్ రూమ్ లో తొంగి చూస్తున్న అగంతకులునిద్రావస్తలో బుక్కరాసముద్రం పోలీసులు.గతంలో ఇలాంటి సంఘటనే జరిగినా పట్టించుకోని బుక్కరాయసముద్రం పోలీసులు. డిజిపి, డిఐజి లకు మెయిల్ ద్వారా పిర్యాదు చేసిన విద్యార్థినీలు.అర్ధరాత్రి ఒక మహిళ స్వేచ్ఛగా రోడ్డులో తిరిగినప్పుడే నిజమైన స్వతంత్రం వచ్చినట్టని చెబుతుంటారు... కానీ స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ళు గడుస్తున్నా.. ఒక మహిళ రోడ్డుపై నడవటం సంగతి అటు ఉంచితే ఒక అత్యున్నతమైన యూనివర్సిటీలో తమ వాష్ రూమ్ లో కూడా విద్యార్థినుల మానానికి భద్రత లేకుండా పోయింది. వినేందుకు ఇది ఆశ్చర్యంగా ఉన్నా.. మన ఆంధ్రప్రదేశ్లో అది కూడా అనంతపురం జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఒక మహిళ ఎమ్మెల్యే ఇలాకాలో విద్యార్థినుల మానానికి రక్షణ లేకుండా పోయింది. బుక్కరాయసముద్రం మండలంలోని సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులకు రక్షణ లేకుండా పోయింది. జంతులూరు వద్ద ఉన్న సెంట్రల్ యూనివర్సిటీలో సుమారు 1500 మంది విద్యార్థిని విద్యార్థులు చదువుతున్నారు. పలు రాష్ట్రాలు వెస్ట్ బెంగాల్, ఒరిస్సా, తమిళనాడు, కర్ణాటక,కేరళ మరియు మన రెండు తెలుగు రాష్ట్రాల్ల నుంచి ఇక్కడికి వచ్చి చదువుతున్నారు. గత కొన్ని రోజులుగా విద్యార్థినుల వాష్ రూమ్ లో ఉండగా గుర్తుతెలియని ఆగాంతకులు తొంగి చూస్తున్నారు. గతంలోనే ఈ సంఘటనను విద్యార్థులను గుర్తించి పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. అయితే అప్పట్లో బుక్కరాయసముద్రం పోలీసులు దీనిపై చాలా నిర్లక్ష్యంగా వహించారు. పైగా ఎమ్మెల్యే అయిన బండారు శ్రావణి యూనివర్సిటీకి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అయితే ఇప్పటి వరకు మహిళా ఎమ్మెల్యే ఆదేశాలకు లెక్కలేదు.. విద్యార్థులు అంతకంటే రక్షణ లేదు. బుక్కరాయసముద్రం పోలీసులు నిద్రపోతున్నారో లేక నిద్ర నటిస్తున్నారో అర్థం కాని పరిస్థితి. తాజాగా ఆదివారం రాత్రి కూడా గుర్తు తెలియని ఆగాంతకులు వాష్ రూమ్ లో తొంగు చూస్తుండటాన్ని విద్యార్థినులు గమనించారు. వెంటనే కేకలు వేయగా. వారు అక్కడి నుంచి పారిపోయారు. వెంటనే విద్యార్థినీలు పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. వారి నుంచి నిర్లక్ష్యపు సమాధానం రావడంతో అర్ధరాత్రి వేళ రోడ్డుపై బైఠాయించి తమ నిరసన వ్యక్తం చేశారు. ఒక సెంట్రల్




యూనివర్సిటీలో విద్యార్తీనులకు రక్షణ లేకపోవడం ఏంటని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. బుక్కరాయసముద్రం పోలీసులపై గత కొన్ని రోజులుగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఒక యూనివర్సిటీలో విద్యార్థినులకు ఇలాంటివి జరుగుతున్నా..ఎందుకు పట్టించుకోవడం లేదన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. పోలీసులు పట్టించుకోని పక్షం లో పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడతామని విద్యార్థులు హెచ్చరిస్తున్నారు.

# మేకానిక్కుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### - మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం,ఫిబ్రవరి 17,కృష్ణా జిల్లా బ్యూరో రాష్ట్రంలోని మేకానిక్కుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.మచిలీపట్నం టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ 13వ వార్షికోత్సవం లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం కష్ట పడే శ్రామికులు మేకానిక్కులని అభినందించారు.వారి కష్టం ఏమిటో నాకు తెలుసునని అన్నారు.వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.అర్హులైన వారికి ప్రభుత్వ పరంగా ఇళ్ళ పట్టాలు ఇచ్చే విధంగా తన



వంతు కృషి చేస్తానని తెలిపారు.అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లా వెంకట సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మంది ఈ వృత్తిలో జీవిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వీరికి వృత్తి పరంగా శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేసి వారిని నైపుణ్య పరమైన కార్మికులుగా తీర్చి దిద్దాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేనా పార్టీ బందరు ఇన్చార్జి బండి రామ కృష్ణ,టిడిపి నాయకుడు కొనకళ్ళ బల్లయ్య,అసోసియేషన్ న్యాయ సలహా దారుడు లంకిశెట్టి బాలాజీ, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్,టిడిపి కార్పొరేటర్ సమతా కీర్తి,గెడ్డం రాజు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా సీనియర్ మెకానిక్ దంపతులను మంత్రి సత్కరించారు.

# ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్-2025 రెండో రోజు మ్యాచ్ లు విజేతల వివరాలు

కాకినాడ, ఫిబ్రవరి 17 (నిజం ప్రతినిధి):కాకినాడ పట్టణం జిల్లా క్రీడామైదానంలో జరుగుతున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్-2025 కాకినాడ డీఎస్సేలో జరుగుతున్న హాలిడే సర్వీసెస్ ఆకీ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి,ఉదయం నుంచి సాయంత్రం వరకు మొత్తం 08 మ్యాచ్ లు జరిగాయి. - ఆర్ఎస్బీ హైదరాబాద్- ఆర్ఎస్బీ కొచ్చి జట్ల మధ్య జరిగిన మ్యాచులో ఆర్ఎస్బీ హైదరాబాద్ 8-1 తేడాతో ఆర్ఎస్బీ కొచ్చిపై విజయం సాధించింది.ఆర్ఎస్బీ చండీఘర్ -ఆర్ఎస్బీ ముంబై జట్ల మధ్య జరిగిన మ్యాచులో ఆర్ఎస్బీ ముంబై జట్టు 5-1 తేడాతో ఆర్ఎస్బీ చండీఘర్ పై విజయం సాధించింది.-ఆర్ఎస్బీసీమ్లా - ఆర్ఎస్బీ రాయ్ పూర్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో ఆర్ఎస్బీ రాయ్ పూర్ జట్టు 6-2 తేడాతో ఆర్ఎస్బీ సీమ్లా పై విజయం సాధించింది.-చతీస్గడ్ సెక్రెటరెట్ - గుజరాత్ సెక్రెటరెట్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో చతీస్గడ్ సెక్రెటరెట్ 13-0 గుజరాత్ సెక్రెటరెట్ జట్టు పైన విజయం సాధించింది.-మధ్యప్రదేశ్ - తెలంగాణ జట్ల మధ్య జరిగిన మ్యాచులో తెలంగాణ జట్టు 4-3 తేడాతో మధ్యప్రదేశ్ జట్టు పైన విజయం సాధించింది.- కేరళ సెక్రెటరెట్ - ఢీల్లి సెక్రెటరెట్ జట్ల మధ్య జరిగిన



మ్యాచులో ఢీల్లి సెక్రెటరెట్ జట్టు 9-0 తేడాతో కేరళ సెక్రెటరెట్ జట్టు పైన విజయం సాధించింది.- పాండిచ్చేరి సెక్రెటరెట్ -ఓరిస్సా సెక్రెటరెట్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో ఓరిస్సా సెక్రెటరెట్ జట్టు 6-0 తేడాతో పాండిచ్చేరి సెక్రెటరెట్ జట్టు పైన విజయం



సాధించింది.-గోవా సెక్రెటరెట్ - మహారాష్ట్ర సెక్రెటరెట్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో మహారాష్ట్ర సెక్రెటరెట్ జట్టు 18-0 తేడాతో గోవా సెక్రెటరెట్ జట్టు పైన విజయం సాధించింది.అలరించిన సాంస్కృతిక కార్యక్రమాల సాయంత్రం డీఎస్ఏ మైదానంలో శ్రీకృష్ణ కోలాట బృందం, శ్రీ భరత్ లిఖిత ఆర్కెస్ట్రా, ఆర్ టెక్నో రాక్ బ్యాండ్ నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి.

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలి




**- రూ. 27.5 కోట్ల కేంద్ర నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన %వీూ% డీకే అరుణ**

షాద్ నగర్ నిజం చెపుతాం ఫిబ్రవరి 17 ఈ రోజు షాద్ నగర్ నియోజకవర్గం లో కేంద్ర ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 27.5 కోట్లు నిధులతో అమృత్ 2.0 స్కీం అభివృద్ధి పనులను ప్రారభించడానికి విచ్చేసిన పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య లు ఘనంగా స్వాగతించి అనంతరం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితో పాటు పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి,దేపల్లి అశోక్ గౌడ్, వంశీ కృష్ణ, మచ్చ సుధాకర్, మల్చలం మురళి, చెట్ల వెంకటేష్, కొరమోని హరిభూషణ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూఅభివృద్ధి కోసం పార్టీలు వేరైనా ఎమ్మెల్యేలతో కలిసి పని చేస్తానని,ఇంకా రెండూ మూడు చోట్ల స్థల సేకరణ వల్ల అమృత్ పనులు ఆలస్యమయ్యాయని అన్నారు. అధికారులు చొరవ చూపి అన్ని ఒకే సమయం లో పూర్తి చేసేలా చూసి, పార్లమెంట్ లోని అన్ని మున్సిపాలిటీలకు పెద్ద ఎత్తున కేంద్రం నిధులు విడుదల చేసిందని అన్నారు. ఇప్పటి వరకు అన్ని మున్సిపాలిటీలకు కలిపి అమృత్ స్కీం కింద రూ.397 కోట్ల నిధులు మంజూరయ్యాయని,కాంట్రాక్టర్లు తొందరగా ఈ పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రతి మున్సిపాలిటీలో 24 గంటలు తాగునీరు అందించేందుకే అమృత్ స్కీం కింద కేంద్రం నిధులు విడుదల చేస్తుందని, షాద్ నగర్ మున్సిపాలిటీ కి రూ. 28 కోట్లు నిధులు ఇచ్చామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వాటా, మున్సిపాలిటీ వాటా కూడా ఇవ్వాల్సి ఉంటుందని,ఆ విషయంలో ఎమ్మెల్యే చొరవ చూపాలని అన్నారు.ఈ అమృత్ స్కీం పనులలో భాగంగా మొదటి ఫేస్ లో మంచి నీటి వసతి కల్పించి, 2 వాటర్ ట్యాంకులు, 50 కిలోమీటర్ ల పైప్ లైన్స్ నిర్మాణం కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఋషికేష్, పసుపుల ప్రశాంత్, బిజెపి మండల అధ్యక్షులు రాధిక, పిట్టల సురేష్, మహేందర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి మరియు జిల్లా నాయకులు వివిధ మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు..

**- మారబోయిన రవి యాదవ్.**

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 17 ( నిజం చెపుతాం ) : - పార్టీ కార్యాలయం, ప్రజా సంక్షేమం కోసం ఎం.అర్. వై పౌండేషన్ ఏర్పాటు.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు అభిమానుల ఆనందోత్సవాల మధ్య శేరిలింగంపల్లి లో అంగరంగ వైభవంగా జరిపారు. శేరిలింగంపల్లి బీఆర్ఎస్ స్థానిక నేత మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా పార్టీ శ్రేణుల తో కలసి నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ రాజ్యసభ సభ్యులు, గ్రీన్ ఇండియా చాలెంజ్ ఫౌండర్ జోగినపల్లి సంతోష్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా హరితసేన, గ్రీన్ ఇండియా చాలెంజ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి మసీద్ బండ ప్రభుత్వ పాఠశాలలో వృక్షార్చన కార్యక్రమంలో బాగంగా స్కూల్ విద్యార్థులతో కలిసి సంతోష్ కుమార్ మొక్కలు నాటారు..వృక్షార్చన కార్యక్రమం నిర్వహించిన అనంతరం స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు.అనంతరం శేరిలింగంపల్లి స్థానిక బీఆర్ఎస్ నేత రవి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి ఎం. అర్. వై ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి దాని ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు రవి యాదవ్ తెలిపారు. అనంతరం ఉద్యమ








కారులను సత్కరించి కేసీఆర్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్యాలెండర్, డైరీ లు బి.ఆర్.ఎస్ పార్టీ తరుపున తయారు చేయించి అవి కార్య కర్తలకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాయిబాబా, మాజీ బిసి కమిషన్ మెంబర్ కిషోర్ గౌడ్,గ్రీన్ ఇండియా చాలెంజ్ కో ఫౌండర్ రాఘవ, గోపరాజు శ్రీనివాస్ రావు, కలిదిండి రోజా, రమేష్ కురుమ,సుబ్బరాజు, రాములు, రవి కుమార్, గడ్డం శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్, పావని గౌడ్, రామా దేవి, ఆశ మరోజ్, స్వరూప, సుజాత, నిరూప, దివ్య, అర్. అరుణ, అనిత రట్టి, నాగమణి, రాజమణి, శోభ, బి. పావని గౌడ్, సుజాత, సాయి నందన్ , అనిల్ యాదవ్, శివ యాదవ్, నర్సింహా రెడ్డి , ప్రవీణ్ యాదవ్, సతీష్ యాదవ్ , శ్రీశైలం యాదవ్, బియ్య మలేష్ గౌడ్, నవీన్ గౌడ్, స్వామి ముదిరాజ్, శివాజీ, మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ఏ ముఖం పెట్టుకొని ఆమనగల్లుకు వస్తున్నారు

**- రేవంత్ మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్, హుస్సేన్..**

మాడ్గుల ఫిబ్రవరి 17 (నిజం చెపుతాం): ఆమనగల్ మండల కేంద్రంలో నేడు నిర్వహించే రైతు దీక్షకు కేటీఆర్ ఏ ముఖం పెట్టుకొని వస్తున్నాడని మాడ్గుల మండల రేవంత్ మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్, హుస్సేన్ అన్నారు.మాడ్గుల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల పాలనలో రైతులకు ఏనాడు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందజేయలేదని వారు విమర్శించారు.అధికారం కోల్పోయిన యేడాదికే రైతు దీక్ష చేయడం విడ్డూరంగా ఉందని వారు విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏకకాలంలో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ అని చెప్పి, విడుతల వారిగా చేసి అది కూడా 10 శాతం చేయలేదని విమర్శించారు.గత రెండు పర్యాయలుగా దళితులను మోసం చేసి మూడు ఎకరాల వ్యవసాయ భూమి,దళిత ముఖ్యమంత్రిని చేస్తానని గద్దనెక్కి దళితులను నిండా ముంచిన ప్రభుత్వం మీ బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అదేవిధంగా రైతుల పంటలకు కనీస మద్దతు ధర కూడ ఇవ్వకుండ మోసం చేసీ వరి వేస్తె ఉరే అని రైతులను బెదిరించిన ప్రభుత్వం మీ బిఆర్ఎస్ ప్రభుత్వం కదా అని ప్రశ్నించారు.గత పది సంవత్సరాలలో రైతుబంధు పేరు చెప్పి గుట్టలకు, చెరువులకు,ఇండ్ల ఫ్లాట్లకు, రోడ్లకు,భూస్వాములకు కమిషన్ల కోసం వైల కోట్ల నిధులను దుర్వినియోగం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ ఒక్క రైతు బాగుపడలేదని కాంగ్రెస్ పార్టీ తెలిపారు.



అధికారంలో వచ్చిన ఒక సంవత్సరం కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రైతులందరికీ ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడంతో దీనికి రైతులందరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకాలు చేశారన్నారు.అదేవిధంగా రైతు భరోసాలో భాగంగా సంవత్సరానికి ఎకరాకు 12 వేల రూపాయలు రైతు ఖాతాలో జమ చేస్తున్నామని ఇప్పటికే చాలామంది రైతులకు ఎకరాకు 6 వేల రూపాయలు బ్యాంకు అకౌంట్ లో జమ అయ్యాయని తెలిపారు.అదేవిధంగా భూమిలేని గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు రైతు ఆత్మీయ భరోసాలో భాగంగా 12 వేల రూపాయలు మహిళలకు అందజేస్తున్నామని వారు

# మాడ్గుల మండల కేంద్రంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



మాడ్గుల ఫిబ్రవరి 17(నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏమి రెడ్డి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ జన్మదిన వేడుకలను పునస్కరించుకొని ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లను పంపిణీ చేశారు.అనంతరం పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలో 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని వారు విమర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పగడాల రవి,మాజీ వైస్ ఎంపీపీ శంకర్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ కల్లు రాజ వర్ధన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి గ్యార వెంకటయ్య (చంటిబాబు),గౌని లాలయ్య గౌడ్, పబ్బు యాదయ్య గౌడ్,వెంకటేశ్వరరావు,బట్టు ధర్మారెడ్డి,నిరంజన్ జి,మాజీ సర్పంచులు పవన్ కుమార్ రెడ్డి,నాయకులు,అనిల్ జి, రాజమోని జంగయ్య యాదవ్,కొప్పుల వెంకటయ్య గౌడ్,బండారి బ్రహ్మం గౌడ్, వెంకటయ్యగౌడ్,జెల్ల శేఖర్ గౌడ్,తుప్పలయ్య గౌడ్,మల్లేష్ యాదవ్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు..

హుజూర్ నగర్ ఫిబ్రవరి 17 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాధకులు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా ఆర్డిఓ ఆఫీస్ ముందు బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున చేరుకొని కెసిఆర్ జన్మదిన వేడుకను ఘనంగా కన్నుల పండుగగా కేక్ కట్ చేసి జరుపుకోవడం జరిగినది. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావుపట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలల కాలం పూర్తయిన కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ అసత్య ప్రచారాలు చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందనీ అంతేగాక తెలంగాణ కోసం ఎన్నో పోరాటాలు చేసి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా చావు నోట్లో తలపెట్టి తెలంగాణను సాధించిన కెసిఆర్ గారిని తెలంగాణలో ఆనవాళ్లు లేకుండా చేస్తానని ప్రగల్భాలు పలుకుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజూర్నగర్ లో ఆర్డీవో ఆఫీస్ లేక గతంలో సుదూర ప్రాంతాలకు వెళ్లి ఎంతో ఇబ్బంది పడుతున్న హుజూర్నగర్ ప్రాంత వాసులకు పట్టణంలో ఆర్డిఓ ఆఫీసును తీసుకొచ్చిన ఘనత ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ది మరి కెసిఆర్ ఆనవాళు లేకుండా చేస్తా అంటున్నారు ఇక్కడ ఆర్డిఓ ఆఫీస్ లేకుండా చేస్తారా అని మాట్లాడుతూ దుయ్యబట్టారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కే ఎల్ ఎన్ రెడ్డి టిఆర్ఎస్కెవి నియోజకవర్గ అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్ ములకలపల్లి రాంబాబు పారేపల్లి నరసింహారావు, నిమ్మల వెంకటేశ్వర్లు, నగేష్ రాథోడ్, చంద్రగిరి రాము, మెండెం లక్ష్మీ నర్సు, ఇట్టి మల్ల మధు, కోల శ్రీనివాస్, భూక్య చంద్రమౌళి పులిచింతల చంటి లక్క వెంకన్న మేరీగా గురవయ్య సిగ సత్యనారాయణ కోలపూడి చంటి రాజు ఎస్కే సయ్యద్ వీసం రత్నశ్రీ పెద్ది పుష్ప ఇందిరాల శ్రీను వేముల అఖిల్ చికాకుల శ్రీనివాస చారి సోమపంగు రవీందర్ జక్కుల వెంకటేష్ మేరీగా సాయి ఎస్ కే ముస్తఫా ఎరగని గురవయ్య అమ్మ రోజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ప్రజలు మళ్ళీ కేసీఆర్ కోరుకుంటున్నారు

**- తుంగతుర్తి లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు**
**- మాజీ జెడ్పి చైర్ పర్సన్ గుజ్జా దీపిక యుగంధర్ రావు**

తుంగతుర్తి ఫిబ్రవరి 17 నిజం చెపుతాంతెలంగాణ రాష్ట్ర సాధకుడు, అపర భగీరథులు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు ని తెలంగాణ ప్రజలు మళ్ళీ ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నారని మాజీ జెడ్పి చైర్పర్సన్ గుజ్జాదీపిక యుగంధర్ రావు లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం ముందు కెసిఆర్ 71వ పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించి అనంతరం ప్రైవేట్ దావకానా లో బ్రెడ్ పంపిణీ, మాజీ చైర్ పర్సన్ ఇంటిలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గడిచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుపరిచిన ఘనత కేసీఆర్ అని కొనియాడారుఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు,మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య,జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, గాజుల యాదగిరి, గుండగాని దుర్గయ్య, గొపగాని రమేష్ గౌడ్, శ్రీనివాస్, తడకమల్ల రవికుమార్, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు భానోత్ విజయ్ కుమార్ నాయక్, ఎలెజర్, అంగోతూ నరేష్, చెరుకు పరమేష్, మల్యాల రాములు, గుడిపాటి వీరయ్య,ఉప్పుల నాగమల్లు యాదవ్,వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీ లు, గ్రామ అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య మహాసభలో మార్పు రావాలి-అమరవాది పోవాలి

**- ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత**




తుంగతుర్తి ఫిబ్రవరి 17 నిజం చెపుతాంహైదరాబాదులో జరిగిన ఆర్యవైశ్య అధ్యక్ష పోటీ నామినేషన్ కార్యక్రమంలో మిడిదొడ్డి శ్యాంసుందర్ ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్సీ బోగ్గారపు దయానంద్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాలు ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా అమరవాది ఉండి ఆయనతో ఒరిగింది ఏమీ లేదని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రంలో పేద ఆర్యవైశు ్యలను గత ప్రభుత్వాల ఆదుకోలేదని, కేవలం ఓటు బ్యాంకు కోసమే వాడుకున్నారని విమర్శించారు. ఆర్యవైశ్య మహాసభలో మార్పు రావాలంటే ప్రతి జిల్లా మండల అధ్యక్షులు ఆర్యవైశ్య ముద్దుబిడ్డ స్నేహశీలి మిడిదొడ్డి శ్యాంసుందర్ చైర్మన్ చేయవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని అన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ నిధుల కోసం కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త ఇమ్మడి సోమ నరసయ్య, తదితర ఆర్యవైశ్య మహాసభ సంఘం నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు...

**- పట్టణంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు...**
**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ.**

భద్రాచలం ఫిబ్రవరి 17 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ రాష్ట్ర సాధకుడు తొలి ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కేసీఆర్,పుట్టినరోజు సందర్భంగా భద్రాచలం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో తొలుత అంబేద్కర్ సెంటర్లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ జరిగింది.అనంతరం అభయాంజనేయ స్వామి పార్కులో వృక్షార్చన కార్యక్రమంలో భాగంగామొక్కలునాటారు.శాంతినగర్ కాలనీలో ఉన్నటువంటి బ్రేస్ వికలాంగుల పాఠశాలలో అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా



పాల్గొన్న రావులపల్లి రాంప్రసాద్ మానే రామకృష్ణ మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్రం అనేది ఉన్నంతకాలం కేసీఆర్ అని పేరు ఉంటుందని, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో సంక్షేమ రాష్ట్రంగా అభివృద్ధి పథంలో తెలంగాణ దూసుకుపోయిందని నేటి రేవంత్ రెడ్డి పాలనకి కెసిఆర్ పాలనకు తేడా స్పష్టంగా అర్థం అవుతుందని ప్రజలు మరోసారి కెసిఆర్ ని ముఖ్యమంత్రి చేయడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు మండల సీనియర్ నాయకులు కొల్లంజయ,ప్రేమకుమార్,రామకృష్ణంకపల్లి విశ్వనాథ్,కోలా రాజు,గుంజా ఏడుకొండలు,కాపుల సూరిబాబు, తూతీగ ప్రకాష్ అంబటికర్ర కృష్ణ, హరితసేన నియోజకవర్గ నాయకులు కీసర యువరాజు, మైనారిటీ నాయకులు అబ్దుల్ ఖాదర్, యువజన నాయకులు బద్ది బాబి మురలా డానియల్ ప్రదీప్,కొలిపాక శివ,చిట్టిమల్ల అనిల్, రావూరి రవికిరణ్,గఫుర్, ప్రసాద్,అప్పారావు, సోషల్ మీడియా అధ్యక్షులుఇమంది నాగేశ్వరరావు, ప్రసాద్, రాఘవ, మహిళా నాయకురాలు కావూరి సీతామహాలక్ష్మి, పూజల లక్ష్మి,ప్రియాంక,స్రవంతి,రాణి తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి సిఐ కిరణ్ కుమారుని మర్యాదపూర్వకముగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్

**- తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ చిన్న ఏసు**



తల్లాడ ఫిబ్రవరి 17 (నిజం చెప్తాం) తెలంగాణ స్టేట్ ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం సత్తుపల్లి పట్టణమందు సిఐ కిరణ్ కుమార్ శ్రీనివాసరావు జి దినేష్ మరియు గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్డెంట్ వెంకటేశ్వరావు గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ గోపి గవర్నమెంట్ లేబర్ ఇన్సూరెన్స్ ఆఫీసర్ వెంగమాంబ మరియు శ్రీనివాస్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసి నటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తేల్లూరి చిన్న ఏసు అదే విధంగా డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ తో 15 నిమిషాలు మాట్లాడటం జరిగినది దీని ముఖ్యంశము శబ్ద కాలుష్యం డ్రగ్స్ పోక్షో చట్టం ఆన్లైన్లో మోసాలు సైబర్ నేరాలు బాల్య వివాహ చట్టం వినియోగదారుల హక్కు చట్టం సమాచార హక్కు చట్టం విద్యాహక్కు చట్టం తదితర చట్టాలపై అవేర్నెస్ మీటింగు ఏర్పాటు చేయుటకు అవకాశం ఇవ్వండి అని అడగగా వెంటనే స్పందించి 20వ తారీకు ఉదయం 10:30 కు అవకాశం ఇచ్చినటువంటి డిగ్రీ కాలేజీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అదేవిధంగా పైన రాయబడిన అధికారు లను కలవడం జరిగినది

## రేగుల గండిలో లింగమంతుల స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు







**- ఎమ్మెల్యే పాయంకి సాంప్రదాయ నుత్యాలతో బాజా భజంత్రీలతో ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు**

**- జాతరకు విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన పినపాక ఎమ్మెల్యే పాయం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: ఫిబ్రవరి 17 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మణుగూరు అశ్వాపురం సరిహద్దు అడవి ప్రాంతంలో ఉన్న లింగమంతుల స్వామి వారి జాతరకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి గుడి కమిటీ సభ్యులు సాంప్రదాయ నుత్యాలతో బాజా భజంత్రీలతో ఘన స్వాగతం పలికారు అనంతరం లింగమంతుల స్వామివారిని దర్శించుకున్న పినపాక ఎమ్మెల్యే పాయం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య అనంతరం జాతరకు వచ్చిన భక్తులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాయం వెంకటేశ్వర్లు పాల్గొని భక్తులకు భోజనాలను వడ్డించారు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 50 సంవత్సరాలుగా ప్రసిద్ధి చెందిన లింగమంతుల జాతరను ఇంత ఘనంగా నిర్వహించిన కమిటీ సభ్యులను అభినందించారు ప్రతి ఏడాది లింగమంతుల స్వామివారిని వేలాది మంది భక్తులు దర్శించుకుంటున్నారని భక్తుల కోరికలను తీర్చే ఆరాధ్య దైవంగా భావిస్తున్నారని లింగమంతుల స్వామి వారి గుడి దినదినంగా అభివృద్ధి చెందుతుందని ఈరోజు స్వామివారిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పినపాక నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా కలిగేలా చూడాలని స్వామి వారిని కోరుకున్నానని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ మణుగూరు శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు ,మణుగూరు టౌన్ అధ్యక్షులు శివ సైదులు ఆలయ కమిటీ సభ్యులు,అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర సాధకుడు కెసిఆర్ జన్మదిన వేడుకలు

**:-స్థానిక ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేద్దాం...**
**:-రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే...**





కల్లూరు ఫిబ్రవరి 17(నిజం న్యూస్)కల్లూరు మండల కేంద్రము లో మెయిన్ సెంటర్ నందు తెలంగాణ రాష్ట్ర సాధకుడు జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్ , మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, మాజీ ఎంపీపీ బీరవల్లి రఘు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి రాష్ట్ర సాధకుడు కెసిఆర్ 10 సంవత్సరాల పరిపాలన దేశంలోనే తెలంగాణను ప్రథమ స్థానంలో ఉంచారని అన్నారు.మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి బి.ఆర్.ఎస్ పార్టీని అగ్రస్థానం ఉంచాలని కోరారు. రాబోయే రోజుల్లో మరల కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ 100 సీట్లతో అధికారములోకి రానుందని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఇటు ప్రజలను, రైతులను మోసం చేసి సంవత్సరం కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు చీదరించుకుంటున్నారని స్థానిక ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ సందర్భంగా కెసిఆర్ జన్మదినమును పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, మాజీ ఎంపీపీ బీరవల్లి రఘు, కాటమనేని వెంకటేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, మాజీ జెడ్పిటిసి జర్పుల లీలావతి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, గొల్లమందల ప్రసాద్, నందిగం ప్రసాద్, గంగవరపు శ్రీనివాసరావు,మేకల కృష్ణ, సిహెచ్ కిరణ్, జక్కంపూడి కిషోర్, వల్లభనేని రవి, బొక్క వెంకటేశ్వర్లు, పెద్ద బోయిన నారాయణ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు జర ఆలోచన చేయండి..

**- అర చెంచా జనాభా లేని అగ్రవర్ణాలకు తగిన బుద్ధి చెప్పండి**

**- మూడు ప్రధాన పార్టీలు రెడ్డిల అభ్యర్థులతో మీ ముందుకు వస్తున్నాయి**

**- పాఠాలు చెప్పే మీ మేధస్సుతో అగ్రవర్ణాలకు గుణపాఠం చెప్పండి**

**- ఇండిపెండెంట్ అభ్యర్థులుగా మీ ముందుకు వచ్చే బీసీ బిడ్డలకు మీ ఓటు వేయండి**

**- టీచర్ ఎమ్మెల్సీ బిసి ఇన్చార్జ్ భీమని సత్యనారాయణ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 17 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు వేసే సమయం దగ్గర పడుతుంది. విజ్ఞానవంతులైన ఉపాధ్యాయ ఓటర్లు జర ఆలోచన చేస్తే అగ్రవర్ణాల అభ్యర్థులకు వణుకు పుడుతుంది. గత డెబ్బై సంవత్సరాలుగా జరుగుతున్న అన్యాయాన్ని ఆలోచన చేయండి విద్య ఉద్యోగాల్లో అగ్రకులాలతో సహా అన్ని కులాలకు రిజర్వేషన్లు ఉన్నాయి. అలాగే అన్ని కులాలకు వారికి కూడా వారి జనాభా ప్రతిపాదికన రాజకీయ రిజర్వేషన్లు చేస్తే బాగుండేది కదా! కొన్ని ఉప కులాలకు రాజకీయ నాయకులకు మాత్రమే రిజర్వేషన్లు ఉన్నాయి. అగ్రకులాల వారికే రాజకీయ పార్టీలు ఉన్నాయి. ఈ దేశాన్ని శాసించే అధికారం తమ సొంత ఆస్తిగా అగ్రకులాలు భావిస్తున్నాయి. అధిక జనాభా కలిగిన అణగారిన వర్గాలు ఎస్సీ ఎస్టీ మైనారిటీ బిసి ప్రజలకు మాత్రం రాజకీయ రిజర్వేషన్లు లేవు అంటే ఒక్కసారి ఆలోచన చేయండి ఓట్లు మనవే వెయ్యాలి కానీ పదవులు మాత్రం వారివి చదువుల్లో అగ్రస్థానం మనదే కానీ ఉద్యోగాల్లో ఆధిపత్యం వారిది అంటే ఎంత అన్యాయానికి గురి అవుతున్నామో మెజార్టీ జనాభా కలిగిన ఓ.బీసీలు ఒకసారి ఆలోచన చెయ్యాలి. ఇప్పటికైనా మేధావి వర్గం అయినా ఎస్సీ ఎస్టి మైనారిటీ బీసీలు ఓటుతో బుద్ధి చెప్పాలి. ప్రధాన పార్టీలు బీసీలకు అన్యాయం చేసి మరోసారి రెడ్డి అభ్యర్థులను బరిలోకి దించాయి. అధిక జనాభా కలిగిన ఎస్సీ ఎస్టీ మైనారిటీ బీసీలకు అవకాశం లేకుండా చేశాయి.అర చెంచా జనాభా లేని ఓసీలు మన ఓట్లని కొనాలని చూస్తున్నారు. మనవాళ్ళకి మాయమాటలు చెప్పి మనకు మనలోనే వివాదాలు సృష్టించి అన్నగారిన వర్గాలను బానిసలు చేస్తున్నారు ఉపాధ్యాయ మేధావి వర్గమా మీరు జర ఆలోచన చేస్తే పాఠాలు చెప్పే మీ మేధస్సుతో అగ్రవర్ణ ఉప కులాలకు గుణపాఠం చెప్పడం ఖాయమే. కాబట్టి ఓబీసీల ఐక్యత అంటే వణుకు పుట్టే విధంగా ఉపాధ్యాయ వర్గము ఆలోచన చేయండి. ఇండిపెండెంట్ అభ్యర్థులుగా వచ్చే మన బీసీ బిడ్డలు అంటే సుందర్ రాజ్ యాదవ్, మరో బిసి బిడ్డ పూల రవీందర్, మీ ముందుకు వస్తున్నారు కాబట్టి మన



బీసీలకు మనమే మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించే బాధ్యత మన పైనే ఉంది మన హక్కులు మనం సాధించాలి అంటే ఇప్పటినుండి మన బిసి బిడ్డలను చట్టసభలకు పంపిద్దాం.మన పిల్లల జీవితాలు బానిసలు కాకుండా కాపాడుకుందాం. ఓట్లు మనవే సీట్లు మనవే అనే చరిత్ర సృష్టిద్దాం అందుకే మన రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ మైనారిటీ ప్రజలు ఏకమవుతున్నారు విద్యావంతులు జర ఆలోచన చేయండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా వచ్చే మన బీసీ బిడ్డలకు మన ఓటు వేసి అత్యధిక మెజారిటీ సాధిద్దాం మన సీట్లు మనవే అంటూ చట్టసభల్లో కూర్చుందాం అంటూ పినపాక నియోజకవర్గం బిసి ఇండిపెండెంట్ ఇంచార్జ్ భీమని సత్యనారాయణ ఉపాధ్యాయ మేధావులకు పిలుపునిచ్చారు

## టాటా ఏసీ.. మోటార్ సైకిల్.. డీ.. వ్యక్తి కి తీవ్ర గాయాలు



చర్ల ఫిబ్రవరి17( నిజం న్యూస్) మండలంలోని తేగడ మూల మలుపు వద్ద టాటా ఏసీ మోటార్ సైకిల్ ఢీకొని కొసరాజు తిరుపతి రాయుడు (70 ) కాలు పూర్తిగావిరిగి పోయింది కుటుంబ సభ్యులు సత్యనారాయణపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు వైద్య అధికారిని దివ్య నయన చికిత్స నిర్వహించి భద్రాచలం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు

## వలస గొత్తి కోయల గ్రామాల గిరిజనులకు ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేయాలి

**- మౌలిక సదుపాయాలు కల్పించాలి**
**-మణుగూరు తహశీల్దార్ వి రాఘవ రెడ్డికి వినతి పత్రం అందజేసిన ఐ ఎఫ్ టి యు నాయకులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 17 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పరిధిలోని వలస గొత్తి కోయల గ్రామాల గిరిజనులకు ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేయాలనీ మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ మణుగూరు తహశీల్దార్ వి రాఘవ రెడ్డికి సోమవారం నాడు ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నాసర్ పాషా మాట్లాడుతూ మణుగూరు మండల పరిధిలోని వలస ఆదివాసి గ్రామాలైన పెద్దిపల్లి, రేగుల గండి, సర్వాయి గుంపు, బుడుగుల, మల్లెతోగు, విప్పల గుంపు తదితర గ్రామాలలో అనేకమంది గొత్తి కోయలకు ఆరోగ్యశ్రీ కార్డులు లేని కారణంగా ప్రమాదాలకు గురైన సందర్భంలో లేదా అనారోగ్యం పాలైన గిరిజనులు మెరుగైన వైద్య చికిత్స పొందాలంటే చాలా ఇబ్బంది పడుతున్న పరిస్థితని ప్రభుత్వపరంగా ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే రానున్న వేసవి నేపథ్యంలో వలస గొత్తి కోయల గ్రామాలకు గిరిజన గ్రామాలకు మరియు మండల పరిధిలోని అన్ని గ్రామాలకు త్రాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని. బుగ్గ ఖమ్మం తోగు, పెద్దిపల్లి, రాయన్నపేట రేగుల గండి సర్వాయి గుంపు, విప్పల గుంపు గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలని మనవి చేశారు. తెలంగాణకు మణిహారంగా నిలుస్తున్న బీటీపీఎస్ పక్కనే ఉన్న మండల పరిధిలోని ఆదివాసి గ్రామాలకు విద్యుత్తు సౌకర్యం లేక చీకట్లో మగ్గుతున్నారని ప్రభుత్వం స్పందించి ఆదివాసి



గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా నాయకులు దుర్గం ప్రణయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కేసీ.ఆర్. జన్మదిన వేడుకలు..

చర్ల ఫిబ్రవరి 17 (నిజం న్యూస్ ) తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రధాత.. తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు . మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్కట్ చేసారు అనంతరం చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు పళ్ళు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు మహిళా నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు





# బాలికల వసతి గృహాలలో సమస్యలను పరిష్కరించాలి..

**- పూజల లక్ష్మి**

**- దిశా ప్రొడక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలికల వసతి గృహాల సందర్శన**



భద్రాచలం ఫిబ్రవరి 17 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బాలికల వసతి గృహాలలో మౌలిక సదుపాయాలను కల్పిస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి డిమాండ్ చేశారు. సోమవారం బాలికల వసతి గృహాలను దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సందర్శించి విద్యార్థినిలతో మాట్లాడి పలు సమస్యలపై ఆయా వార్డెన్లకు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా పూజల లక్ష్మీ మాట్లాడుతూ బాలికల వసతి గృహాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. సరేనా పర్యవేక్షణ లేని కారణం తోనే ఇటీవల బూర్గంపాడు మండలంలో ఒక విద్యార్థిని ఆచూకీ నేటి వరకు దొరకలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహాలలో బాలికలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం మెనూ ప్రకారం ఆహారాన్ని అందిస్తూ విద్యార్థులు అనారోగ్య బారిన పడకుండా ఎక్కువ సమయం చదువుకునే విధంగా వార్డెన్లు కృషి చేయాలని కోరారు. దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు బివి రాజు ఉపాధ్యక్షురాలు కళ్యాణిల ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా వసతి గృహాలను సందర్శించి నెలకొన్న సమస్యలపై అధ్యయనం చేసి పరిష్కారం కోసం పోరాటాలను రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులతో పాటు స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేలు జాతి పశు సంపద పెంచుకోవాలి

**- నాగల్ గిద్ద మండల పశు వైద్యాధి కారి డాక్టర్ రహీమ్**

సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిది ఫిబ్రవరి 17 (నిజం చెపుతాం )పాడి రైతులు ఆర్థికంగా లాబాలు పొందాలంటే మేలుజాతి పాడి పశువులను పెంచుకోవాలని డా రహీమ్ అన్నారు. సోమవారం నాడు నాగల్ గిద్ద మండలం మోర్గి గ్రామం లో జిల్లా పశు ఘణాభి వృద్ధి సంస్థ ఆధ్వర్యంలోపశు సంవర్ధక శాఖ సహకారం తో నిర్వహించిన ఉచిత పశు వైద్యశిభిరంలో అయన పాల్గొని పశువులకు ఘర్భస్త పరీక్షలు సాధారణ చికిత్సలు చేశారు. అవసరం ఉన్న వాటికి తగిన మందులు ఇచ్చారు. ఈ సందర్బంగా అయన పశువుల పోషణ. మేలుజాతి పశువుల పెంపకం గురించి రైతులకు అవగాహన కల్పించారు.మరియు దూడలకు. నట్టల నివారణ మందులు వేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమం లో గోపాల మిత్ర సూపర్ వైజర్ తూక్క రెడ్డి. జె వి ఓ విజయ్ కుమార్. వి ఏ రమేష్. గోపాల మిత్ర శివ రాజ్. ఓ ఏస్ గోకుల్. పాడి రైతులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థుల అంతర్గత మార్కులు నమోదు పరిశీలన




నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 ( నిజం న్యూస్)మార్చి 22 తేదీ నుండి జరగబోయే పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అంతర్గత మార్కుల నమోదు నారాయణపేట జిల్లాలో తేదీ 17 -02-2025 ప్రారంభమైనవిద్యార్థుల సామర్థ్యం ఆధారంగా తెలుగు హిందీ ఆంగ్లము గణిత శాస్త్రము భౌతిక శాస్త్రము రసాయన శాస్త్రం సాంఘిక శాస్త్రము ప్రతి సబ్జెక్టులో 20 మార్కుల నమోదు పరిశీలన చేయడం జరుగుతుందిఈనెల 21 నుంచి ఆన్లైన్లో మార్కుల నమోదు చేయవలసి ఉంటుంది ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలో విద్యార్థుల యొక్క సామర్థ్యాలను అంచనా వేసేందుకు క్షేత్రస్థాయి పరిశీలన బృందాలను విద్యాశాఖ ఏర్పాటు చేయడం జరిగింది17-02-2025 రోజు నారాయణ హై స్కూల్ వైదిక్ పాఠశాలను విద్యార్థుల సామర్థ్యం ఆధారంగా మార్కులను పరిశీలించడం జరిగిందిఈ కార్యక్రమంలో అంతర్గత మార్కుల నమోదు బృందం భారతి ,భాను ప్రకాష్, లక్ష్మణ్ నారాయణ హై స్కూల్ ప్రిన్సిపల్ జి సరిత ,భరత్ కుమార్ , వైదిక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్ వివిధ సబ్జెక్టు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఓబిసి సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ గరిక సుధాకర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 17 (నిజం చెబుతాం)సోమవారం గాంధీభవన్ ఓ బి సి సమావేశం లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయడం పై ధన్యవాదాలు తెలపడం జరిగింది. టీపీసి సీ కమిటీలో నామినేట్ పదవుల్లో. బీసీలకు అవకాశాలు ఇవ్వాలని.. ఈ సమావేశంలో చర్చించారు.. ముఖ్యఅతిథిగా ఏఐసీసీ ఓబీసీ అధ్యక్షులు కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్... పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్.. ఓబీసీ అధ్యక్షులు నూతి శ్రీకాత్ గౌడ్ ముఖ్యతిథిగా విచ్చేసినారు ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కన్వీనర్.. గరిక సుధాకర్.. కొండ స్వామి... ఏరువా అశోక్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కెసిర్ జన్మదిన వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 17 ( నిజం చెబుతాం )చిల్కానగర్ చౌరస్తాలో బాపు కెసిఆర్, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల అందరితో కలిసి భారీ కేక్ కట్ చేసి బాణాసంచార కాల్చి, మొక్కలను నాటి , మిఠాయిలు పంచుకోవడం జరిగింది కార్యక్రమానికి ఎంపీ కంటెస్టెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ బనాల గీత ప్రవీణ్ చిలకానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరితో కలిసి కేక్ కట్ చేశారు.



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ఫిబ్రవరి 17 (నిజం చెబుతాం)తెలంగాణ ప్రధాత తెలంగాణ బాపు, తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71 వ జన్మదినంసందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్ డివిజన్లో టిఆర్ఎస్ నాయకులు నాయకులు పిల్లి నగరాజు ఆధ్వర్యంలో కేక్ కటింగులు, చీరల పంపిణి కార్యక్రమం , ఈ కార్యక్రమంలో మహిళలకు చీరలు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, ఈ సందర్భంగా పిల్లి నాగరాజు మాట్లాడుతూ %-% కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగిందని, ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేసి తెలంగాణను నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని ప్రశంసించారు.



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 17 (నిజం చెబుతాం)కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్-రాగిడి లక్ష్మారెడ్డి,ఉద్యమకారుడు పిట్టల నరేష్ ముదిరాజ్తెలంగాణ జాతిపిత,స్వరాష్ట్ర సాధకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బంగారు తెలంగాణ నిర్మాత రైతు బాంధవుడు సకల జనుల హితుడుకల్వకుంట్ల చంద్రశేకర్ రావు (కెసిఆర్) పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు పిట్టల నరేష్ ముదిరాజ్ అద్వర్యం లో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలసి కేసీఆర్ బర్త్ డే సందర్భంగా చిల్కానగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన వేదికు ముఖ్య అతిధులుగా బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి విచ్చేసి స్థానిక పార్టీ నాయకులతో కలసి కేక్ కట్ చేసి కెసిఆర్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ చౌరస్తాలో మొక్కలు నాటి నిరుపేదలకు పండ్ల పంపిణి కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమమం లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నెర్ధం భాస్కర్ గౌడ్ చిల్కానగర్ డివిజన్ సీనియర్ నాయకులు జల్లి మోహన్ పల్లె నర్సింగ్ రావు గుడి మధుసూదన్ రెడ్డి ఈరెల్లి రవీందర్ రెడ్డి కొంపల్లి రవీందర్ ముదిరాజ్ విబి నర్సింహా మాస శేఖర్ అకిటి బల్ రెడ్డి ఎడ్ల పరమేష్ కొంపల్లి రాజ్ కుమార్ మాటేటి కైలాసం సకినాల ప్రసాద్ నేత శనిగరం తిరుమలేష్ నిమ్మనగోటి యాదగిరి పోచయ్య కొంద్ర రాములు దాసరి సిద్దయ్య సదానంద్ చారి బలరాం అంజనేయులు మాయ ప్రవీణ్ కల్వల సంతోష్ ముదిరాజ్ ఉపేందర్ మేకల జీవన్ కిరణ్ కోలాని సంతోష్ రెడ్డి సీత రాజు యాదవ్ సతీష్ బొబ్బాల నవీన్ రెడ్డి పొట్ట వినోద్ పొట్టోలు రాజు యాసరేని నరేష్ కట్ట వీరారెడ్డి శ్యామ్ నబీ కల్వల సురేష్ ముదిరాజ్ కన్నా మున్నా మరియు ఉద్యమకారులు యువజన నాయకులు ప్యాసింజర్ ఆటో యూనియన్ కార్యవర్గం నాయకులు తదితరులు పాలొన్నారు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 17 (నిజం చెబుతాం) సోమవారం తెలంగాణ రాష్ట్ర తొలి, మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 71వ పుట్టినరోజు సందర్భంగా మల్లాపూర్ డివిజన్ వార్డ్ కార్యాలయం వద్ద పుట్టినరోజు వేడుకలు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక డివిజన్ నాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తల సమక్షంలో కేక్ ను కట్ చేసి అనంతరం డా బి.ఆర్ అంబేద్కర్ భవనంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి షర్తు దాటి వృక్షాలు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు

# మలిపెద్ది సుధీర్ రెడ్డికి జన్మదిన వేడుకలు..

**- శుభాకాంక్షలు తెలియజేసిన పీర్జాదిగూడ కాంగ్రెస్ నాయకులు తుంగతుర్తి రవి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్, ఫిబ్రవరి 17 (నిజం చెబుతాం) మేడ్చల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, కార్పొరేషన్ మాజీ మేయర్ అమర్ సింగ్,ఘట్కేసర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రె రాజేశ్. మేడ్చల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి కార్పొరేషన్ మాజీ మేయర్ అమర్ సింగ్,ఘట్కేసర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రె రాజేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ, మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధిలో మలిపెద్ది సుధీర్ రెడ్డి పాత్ర ఎంతో ముఖ్యమైనదని, ఆయన చేసిన అభివృద్ధి పనులు



చిరస్మరణీయమని ప్రశంసించారు. పర్యావరణ పరిరక్షణ, రహదారుల విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాల్లో ఆయన చేసిన కృషిని గుర్తు చేస్తూ, నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ తరఫున అన్ని విధాలుగా సహకారం అందిస్తామని తెలిపారు. ఇందులో భాగంగా, నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించేందుకు పార్టీ కట్టుబడి ఉందని, ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు. మలిపెద్ది సుధీర్ రెడ్డి ఆరోగ్యంగా,



ఆయురారోగ్యాలతో ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కాంగ్రెస్ నాయకులు బండిరాళ్ల భాస్కర్, నాదం గౌడ్, బండి శ్రీరాములు, వంగూరి పరమేష్, సుదర్శన్ రెడ్డి, సోమయ్య, సైదా నాయక్, కృష్ణ, కపిల్, విష్ణు,పీర్జాదిగూడ మహిళా అధ్యక్షురాలు శ్రీలత భద్రు నాయక్,ఎన్.ఎన్.కె. దుర్గ,అరుణ, అంజమ్మ మరియు ఇతర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.లి

## విజయవంతంగా రక్తదాన శిబిరం



నారాయణఖేడ్ నిజాంపేట్ ప్రతినిధి ఫిబ్రవరి 17(నిజం చెపుతాం) తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి జన్మదిన సందర్భంగా నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం అయింది అని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో వృక్షఅర్చన కార్యక్రమంలో భాగంగా చెట్లను నాటారు.అనంతరం పేషెంట్లకు పండ్లు మరియు బన్ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరెంటెంట్ రమేష్, మాజీ జెడ్పిటిసిలు లక్ష్మీబాయి రవీందర్ నాయక్, నరసింహారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్,నారాయణఖేడ్ మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేష్,మనూర్ మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, నాగలిగిద్ద మండల పార్టీ అధ్యక్షులు పండరి,ఖేడ్ మండల పార్టీ ఉపధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్,మాజీ ఎంపీటీసీ ముజామిల్, జిల్లా నాయకులను చింతల గీతా రెడ్డి , టి ఆర్ ఎ న్ వ నియోజకవర్గ నాయకులు చింటూ నరేష్ గౌడ్ ,మల్గొండ, మాజీ సర్పంచ్లు వెంకటేశం,రాజు, సల్మాన్,మాజీ ఉప సర్పంచ్ సిద్ధు, నాయకులు ఉబెద్, లక్ష్మణ్ నాయక్, సర్దార్ నాయక్, అశోక్ రెడ్డి, అబ్బు పటేల్,బంగారు రాజు, సాయియాదవ్,శివశంకర్,రాములు,సంతోష్, సమీ, జ్ఞానేశ్వర్, మచ్చేందర్, మల్లేశం, రమేష్, ఇమ్రాన్, నర్సింలు, ఇస్మాయిల్,తదితరులు ఉన్నారు.

## క్లిష్ట పరిస్థితుల్లో అండగా నిలిచిన ఐఎఎస్ నరహరి కి ధన్యవాదాలు - ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 17 ( నిజం చెబుతాం)గతవారం పుష్కరాలకు వెళ్లి తిరుగుప్రయాణంలో మధ్యప్రదేశ్ రాష్ట్రం జబల్ పూర్ జిల్లా సిహోరా వద్ద జరిగిన దుర్ఘటనలో ఇద్దరికీ మెరుగైన వైద్య సదుపాయాల కొరకు మరియు మరణించిన వారి పార్థీవ దేహాలను తరలించేందుకు బిజెపి రాష్ట్ర



కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి కి ఆ రాష్ట్రంలో అధికారులకు ఆదేశాలు ఇస్తూ అన్ని విధాల సహకరించిన మధ్యప్రదేశ్ కాడర్ ఐఎఎస్ అధికారి ఆరోగ్య శాఖా ప్రిన్సిపాల్ సెక్రటేరి నరహరి గొప్ప సహాయానికి శామీర్పేట్ లోని వారి నివాసంలో కృతజ్ఞతలు తెలిపిన సుదర్శన్ రెడ్డి ,వారి మిత్రులు జీవన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి,

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిజ్ఞాస విద్యార్థి అధ్యాయన యోజన పోటీలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 17 (నిజం చెబుతాం)తెలంగాణా కళాశాల విద్యాశాఖ నిర్వహించిన రాష్ట్ర స్థాయి జ్ఞిస విద్యార్థి అధ్యయన యోజన పోటీలలో 1047 ప్రాజెక్టు లు పోటీపడగా.. 291 ప్రాజెక్టు లు రాష్ట్రస్థాయి పోటీల కోసం ఎంపికయ్యాయి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ నుంచి 05 ప్రాజెక్టులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాయని ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. జంతుశాస్త్రంకి – డా.ఎ.రవిప్రసాద్, అర్థశాస్త్రంకి – డా.ఎన్ రాజశ్రీ , రసాయన శాస్త్రంకి – కె.గీత, భౌతిక శాస్త్రంకి – డా.వి.శ్రీనివాసరావు, గణితశాస్త్రంకి – జి.శ్రీదేవి లు పర్యవేక్షణ వహించగా.. విద్యార్థులు ఉత్సాహంగా పరిశోధన చేశారు. ప్రిన్సిపాల్ డా.కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో క్షేత్రస్థాయి పరిశోధన పట్ల ఆసక్తి పెరగాలని కోరారు. ఈ సందర్భంగా పర్యవేక్షకులకు , విద్యార్థులకు ప్రిన్సిపాల్ అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, జ్ఞిస సమన్వయకర్త డా.ఆర్. చంద్రసాగర్, డా.సిహెచ్.సత్యనారాయణ, డా.జి.తిరుపతయ్య, పి.విజయ్ కుమార్, జె.విశ్వనాథ్ కుమార్, డా.ఎస్.యమున తదితరులు పాల్గొన్నారు.